


## ఆదివాసీ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది

- గంగమ్మకాలనీ గొత్తికోయ గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం

- పాల్గొన్న ఎస్పీ రోహిత్‌రాజు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 05, జులై 2025 16 పేజీలు




# దగాకోర్.. తహశీల్దార్

## గుట్టమల్లారాన్ని నిలువునా దోచాడు

- షెడ్యూల్డ్ ఏరియాలో అవినీతి ఆర్ఓఆర్‌లు
- ఎకరాలకు లక్షన్నర
- కోటానుకోట్ల అక్రమ సంపాదన
- రెవెన్యూ మంత్రికీ వాటాలివ్వాలంటూ బెదిరింపులు
- ప్రతిఘటించిన వారి పొలాల్లో బోర్డులు
- డబ్బులిస్తే తీసేస్తాడు
- సిఐ కన్నా ఈయనే ముందు ఎసిబికి చిక్కాలట
- ముందుగా తొందరపడి సతీష్ చిక్కుకున్నాడా
- అశ్వారావుపేటలో రూ.కోట్లకు ప్రభుత్వ భూములమ్మింది ఈ ప్రబుద్ధుడే
- సిబి సిఐడికి ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం

ప్రభాతవార్త ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం

మణుగూరులో ఈమధ్యకాలందాకా పనిచేసి సాక్షాత్తూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి నెత్తినే శఠగోపం పెట్టేందుకు దుస్సాహసానికి పాల్పడి చివరికి ఆయనచేత చీవాట్లు తిని దాదాపు పారిపోయిన ఓ తహశీల్దార్ అవినీతి భాగోతమిది. రెవెన్యూ అన్నాక ఇందులో పవిత్రతని ఆశించడం గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకల్ని ఎంచుకోవడమేననే విషయం కొత్తదేమీకానప్పటికీ.,తల్లికీ మరుగుండాలంటారు కదా. ఏదో గుట్టుగా నాల్గురాళ్ళు సంపాదించుకోవడాన్ని ఎవరూ తప్పు పట్టరు. కానీ ఈ తహశీల్దార్ మణుగూరులో పనిచేసిన కాలంలో చేయని అవినీతి లేదనే వార్తలు బయటికొస్తున్నాయి. ప్రతీదాంట్లోనూ దందాయిజమే. ప్రతీదాన్నీ డబ్బుతో జోకడమే. పైసలిస్తే చాలు ఏదైనా చేసేస్తాడు. ఎవరైనా ఈయన దౌర్జన్యాన్ని ప్రశ్నించారా..వాళ్లు ఐపోయినట్లే. సార్.. తానొక తహశీల్దార్‌నని మరచిపోతారు. వీధిరౌడీ అవతారమెత్తుతారు.

2 లో..




తనచేతిలో ఉన్న అధికారాన్ని వాడేసి నానావిధాలా వెంటాడి వేధించి చివరికి తనదారికి తెచ్చుకుంటారు. దారికి రాకపోతే కడుపుమీద కొట్టేసి పాపం మూటగట్టుకోడానికి కూడా వెనుకాడలేదని ఇక్కడి బాధితులనేకమంది రోధిస్తున్నారు. ఈ తహశీల్దార్ నాశనమైపోవాలంటూ శాపనార్ధాలు పెడుతన్నారంటే.,ఈయనెంతగా ఇబ్బందులు పెట్టారో అర్ధంచేసుకోవచ్చు. ఈయనగారి లీలలు అనేకం బయటపడుతున్నాయి. ఇందులో ఈరోజు కొన్నింటిని ప్రజలముందుంచే ప్రయత్నం చేస్తున్నాం.



# చిన్నమండవలో.. విషాదం

2 లో..

- ప్రాణాలతో బయటపడిన మరో ఇద్దరు యువకులు
- మరో ఇద్దరిని కాపాడిన జాలరి
- కన్నీటి పర్యంతమైన గ్రామస్తులు

## ద్విచక్ర వాహనంను కడగటానికి మున్నేటిలోకి వెళ్ళి అన్నదమ్ములు మృతి

చింతకాని, ప్రభాతవార్త జూలై 4 :

ద్విచక్ర వాహనాన్ని కడగడానికి మున్నేట్లో వెళ్ళి నీటిలో మునిగి ఇద్దరు యువకులు మృతిచెందగా మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడిన ఘటన ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని చిన్న మండవ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.

## మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు..

# ముందస్తు చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అన్ని శాఖల యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేయాలి
- గత అనుభవాలను దృష్టా మరిన్ని పునరావాస కేంద్రాల ఏర్పాటు
- మున్నేరు లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం బ్యూరో జూలై 04, ప్రభాతవార్త:

మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు

2 లో..



# దగాకోర్ తహశీల్దార్

**డబ్బిస్తే ఏ గడ్డయినా తినేస్తాడు**

మణుగూరు తహశీల్దార్ పరిధిలోని గుట్టమల్లారం రెవెన్యూ గ్రామాన్ని ఈ తహశీల్దార్ ఓ బంగారుగనిగా వాడుకున్నారు. ఇక్కడ రియలెస్టేట్ అభివృద్ధి ఉంది. ఐతే ఇది షెడ్యూల్డ్ ఏరియా కావడంమూలాన.,ఈ వ్యాపారం నిషేధం. ఈ లొసుగే దగాకోర్ ఆఫీసర్ పాలిట వరమైంది. ముందుగానే తనను సంబంధిత వ్యాపారులు కలిసి.,తాను కోరిన సొమ్ములు సమర్పించుకుంటే సరేసరి.,లేదా ఆయా ప్రదేశాల్లో సార్ బోర్డులు పెట్టేస్తారు. "ఇది ప్రభుత్వ భూమి.,ఇందులో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు.,అతిక్రమించిన వారు శిక్షార్హులు" ఇది ఆ బోర్డు సారాంశం. ఇంకేముందీ అప్పటికే పెట్టుబడులు పెట్టిన బాధితులు సార్ దార్లోకి వచ్చేస్తారు. అడిగిందిచ్చేస్తారు. తెల్లారేసరికి బోర్డూ ఉండదు.,అక్కడ సమస్యా ఉండదు. అంతా గప్‌చుప్. ఎవరైనా తోక జాడించారో.,అలాంటి వారి ప్రదేశాల్లోని బోర్డులు తీయబడవు. కక్ష సాధింపు మొదలెడతారు. వీధిరౌడీల కన్నా హీనంగా తయారై నరకం చూపిస్తారు. "నేను వద్దికట్టుకుని కోర్టు మెట్లమీద కూర్చుంటే మీకు సెంటుభూమి దక్కనీయను.,నిలువ నీడ లేకుండా చేస్తా ఖబడ్దార్" ఇదీ సదరు తహశీల్దార్ చేసిన బెదిరింపులని చాలామంది బాధితులు వాపోతున్నారు. ఇలాటి వారు 20కి పైగా సార్‌కి వ్యతిరేకంగా హైకోర్టులో రిట్‌పిటిషన్లు వేసినట్లు తెలిసింది.

**ఏజన్సీలో దగాకోర్ పార్టేషన్లు**

ఏజన్సీలో గిరిజనేతర వ్యక్తుల మధ్యన 1970 ఫిబ్రవరి 12 తర్వాత భూక్రయవిక్రయాలు నిషేధమనే విషయం అందరికీ తెలిసిందే. కాకపోతే ధరణిలో ఉన్న అవినీతి సందుని అడ్డుపెట్టుకుని దొంగ పార్టేషన్లు చేసి పారేసి విచ్చలవిడిగా 1/70 నిబంధనలకు నిప్పుపెట్టినట్లు చెబుతున్నారు. హిందూ వారసత్వ చట్టం లోని వారసత్వాల నిర్వచనాలకు తిలోదకాలిచ్చి, పెద్దఎత్తున ఆర్గనైజ్డ్‌గా పట్టాదారు పాస్ పుస్తకాలు జారీచేసేసినట్లు ప్రచారం జరుగుతున్నది. ఇందులో ఎకరాకు లక్షన్నర రూపాయలకు పైగా నిలువుదోపిడీ ఉన్నట్లు తీవ్ర ఆరోపణలున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే డబ్బులిస్తే చాలు ఎవడి పట్టా అయినా ఎవడికైనా మార్చి పారేశాడట. ఈ సార్ రాకముందు ఆయా సర్వే నెంబర్లలో వహణీల్లో ఉన్న అసలు పట్టాదారులెవరు, ఈరోజున ఎవరు మారారు, ఎలా మారారు, పట్టాదారుకీ ప్రస్తుత రికార్డు పొజిషన్లో ఉన్నవారికీ మధ్య ఏవిధమైన వారసత్వమున్నది అనే అంశాలు ప్రభాతవార్త వద్దకు చేరాయి. వాటిని వివరంగా రేపటినుంచీ అందించడం జరుగుతుంది.

**ల్యాండ్ గ్రాబింగ్‌తో వేధింపులు**

సార్ అవినీతి ప్రహసనంలోనే ల్యాండ్ గ్రాబింగ్ నాటకాలూ తారాస్థాయికి చేరినట్లు చెబుతున్నారు. ఎవరైనా తన మాట వినకుండా తానడిగిన డబ్బులివ్వకుండా మొండికేస్తే అలాంటి వాటిల్లో కొన్ని ల్యాండ్ గ్రాబింగ్ కేసులు బుక్ చేయించి వేధించినట్లు ఆరోపణలున్నాయి. ఇలాటి నేపథ్యంలోనే సిఐ సతీష్ ఇబ్బంది పడిన ఉదంతం మనకు సజీవసాక్ష్యంగా ఉంది.

**రెవెన్యూ మంత్రికే పంగానామాలు పెట్టే ప్రయత్నం**

ఈ తహశీల్దార్ బరితెగింపు ఎంతదాకా వచ్చిందంటున్నారంటే.,అధికార కాంగ్రెస్‌కే వెన్నుపోటు పొడిచే సాహసానికి పాల్పడ్డారట. ఇంత అరాచకాలు జరుగుతున్నందున ఈ అధికారి భాగోతాన్ని కీలక ప్రజా ప్రతినిధులకు బాధితులు చెబితే.,సమస్య పరిష్కారం కాకపోగా కొండనాలికకు మందేస్తే ఉన్న నాలిక ఊడిన చందంగా మారినట్లు తెలుస్తున్నది. "మీరు నామీద పిర్యాదు చేస్తారా.,ఇప్పుడు మీకు విధించే పెనాలిటీ డబుల్ అయింది, ఎందుకంటే మీరు ఈ పనిచేయడం వల్ల తాను మంత్రికి, ఇతర ప్రజాప్రతినిధులకు కూడా కమీషన్లు" ఇచ్చుకోవాలంటూ ఆ తహశీల్దార్ నానా హింసా పెట్టినట్లు తీవ్ర స్థాయిలో ఆరోపణలున్నాయి. ఈ ఆధారాన్నీ పోగేసి సిబిసిఐడికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిసింది. రేపటినుంచీ మరిన్ని ఆసక్తికర అవినీతి భాగోతాలను సీరియల్‌గా ఇవ్వడం జరుగుతుంది.

# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు



తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు.వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఏదులా పురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎంపీడీవో కుమార్, ఎన్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చిన్న మండవలో విషాదం

(మొదటి పేజీ తరువాయి..)

స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాలు మేరకు మండల పరిధి లోని చిన్నమండవ గ్రామానికి చెందిన కాసిమాల చిన్న వెంకటి, సుభద్ర దంపతులకు చెందిన కుమారులు కాసిమల నాగ గోపి (22) కాసిమాల నంద కిషోర్ (18)లో ఇద్దరు అన్నదమ్ములు మున్నేటిలో మునిగి ప్రాణాలు కోల్పోవటం జరిగింది. చిన్న మండవ గ్రామ శివారులో ఉన్న మున్నేటి దగ్గరకు తనకు ఉన్న ద్విచక్ర వాహనాన్ని కడుక్కొని వద్దామని వెళ్లడం జరిగిందని ఆ క్రమంలో ద్విచక్ర వాహనాన్ని కడుక్కొని సరదాగా ఈత కొట్టి ఇంటికి వెళ్లాం అనుకున్న వీరిద్దరు ఒక్కసారిగా మున్నేటి వరద ఉధృతి ప్రవాహం ఎక్కువ కావడంతో ఆ వరద ఉధృతి ప్రవాహంలో కొట్టుకొని పోయి ప్రాణాలు కోల్పోయినటువంటి పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. అంతేకాకుండా వీరితో పాటు వెళ్లిన గంటేల ప్రవీణ్, అరికోట్ల కిషోర్ అనే యువకులు కూడా మున్నేటిలో గల్లంతైన క్రమంలో అదే సందర్భం లో చిన్న మండవ గ్రామానికి చెందిన వరద పట్టా చిన్న బుజ్జి గాలంతో చేపలు పడుతున్నదని వరద ఉధృతి లో కొట్టుకు పోతు కేకలు వేస్తున్న వారిని గమనించి మున్నేట్లోకి దిగి వారిద్దరిని ఒడ్డుకు చేర్చారు. మిగిలిన ఇద్దరు కోసం గాలించిన గాని వారు దొరకక పోవడంతో ప్రాణాలు కోల్పోయి తేలాడుతుంటే మృత దేహాలను ఒడ్డుకు చేర్చారు. ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు మరణించడంతో చిన్నమండవ గ్రామం వాసులు కన్నీటి పరవంతమయ్యారు ఈ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## మహనీయుల జీవితం అందరికి ఆదర్శం

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:* మహనీయుల జీవితం అందరికి ఆదర్శప్రాయమని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత భవనం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి, కొణిజేటి రోశయ్యల జయంతి కార్యక్రమాలకు జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొతో కలసి పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నెలరాలిన తొలి అమరుడన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అన్నారు. కొణిజేటి రోశయ్య అనేక శాఖల్లో మంత్రిగా పనిచేశారని, ముఖ్యమంత్రిగా కూడా విధులు నిర్వహించారని, తమిళనాడు గవర్నర్‌గా కూడా పనిచేశారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు నర్సింహరావు, వెంకటేశ్వర్లు, మధుసూదనరాజు, మరియన్న, కిరణ్‌కుమార్, సురేష్, శ్రీనివాస్, పవన్‌కుమార్, మదన్‌గోపాల్, వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

## గణితశాస్త్ర విభాగంలో హారికకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జులై 4 ప్రభాతవార్త :* కాకతీయ విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ పరిశోధకురాలు బోల్లెద్ద హారికకు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బోల్లెద్ద హారిక " ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్టడీ స్టేట్ ప్రొబబిలిటీ వెక్టర్ ఆఫ్ పాజిటీవ్ డెఫినైట్ రెగ్యులరైజ్డ్ లైనర్‌సిస్టమ్స్ ఆఫ్ స్టాటిస్టిక్ మ్యాట్రిక్స్" అనే అంశం పై విభాగ సహ ఆచార్యులు డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. కొత్తగూడెం వాస్తవ్యులు అయిన డాక్టర్ బోల్లెద్ద హారిక ప్రస్తుతం, వరంగల్ (వెస్ట్)లోని టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ కాలేజీలో గణిత విభాగ అధిపతిగా ఉన్నారు.

## కామ్రేడ్ దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో పోరాడుదాం

**- 79 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన న్యూడెమోక్రసీ**

**పాల్వంచ టౌన్, జూలై 4 – ప్రభాతవార్త:**

భూమి భుక్తి ఈ దేశ విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో తొలి అమరవీరుడైన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ పట్టణంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. అనంతరం పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పటేల్ పట్వారిలు దోపిడీదారులు భూస్వాములు మొత్తం ప్రజలని హింసిస్తూ వారు చేసిన శ్రమను దోచుకుంటూ పంటని దోచుకోవడం లాంటివి చేశారు తినడానికి తిండి ఉంటానికి ఇల్లు లేనటువంటి పరిస్థితుల్లో దొడ్డి కొమురయ్య చేసిన ఉద్యమం ఫలితంగా ఈరోజు తెలంగాణలో భూములు వచ్చాయని వారన్నారు. పటేల్ పట్వారి దోపిడిదారులకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించే క్రమంలో వారు జరిపిన కాల్పుల్లో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరుడయ్యారు ఆయన ఏ ఆశయ సాధన కోసం పోరాడాడు ఈ దేశంలో తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట దున్నేవాడికే భూమి కావాలని నినాదంతో పోరాడాడు ఆయన ఆశయాల సాధనలో ఈరోజు మనమంతా ఉద్యమించాలని అప్పుడే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మల్లేష్ గోపి రామస్వామి నరసింహారావు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ఖర్గే సభలో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, జూలై 4 – ప్రభాతవార్త:**

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమావేశానికి హైదరాబాద్ వచ్చిన ఖర్గే సభలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాశుక్రవారం హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులబహిరంగ సభకు ముఖ్య అతిధిగా వచ్చిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సభలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిడిలీళీ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సభలో ఖర్గే తో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె. సి. వేణుగోపాల్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పి. సి. సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పి. సి. సి కార్యవర్గ సభ్యులు రాష్ట్ర మంత్రులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో కొత్వాల తో పాటు పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, బాలినేని నాగేశ్వరరావు, బాధర్ల జ్యోషి కుమార్, వై. వెంకటేశ్వర్లు, షేక్ చాంద్ పాషా, కాపా శ్రీను,వీరు, భూక్యా రాములు తదితరులు పాల్గొన్నారు.



## కేటీపీఎస్ 5,6 దశల్లో రోశయ్య జయంతి

**పాల్వంచ టౌన్, జూలై 4 – ప్రభాతవార్త:**

పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో కొణిజేటి రోశయ్య జయంతిని నిర్వహించారు. జయంతి ని ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ప్రసంగిస్తూ..... కొణిజేటి రోశయ్య సాధారణ కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, వివిధ రాష్ట్రాల గవర్నర్ పదవులు నిర్వహించిన మహనీయుడని రోశయ్య ముందుచూపు, సమయపాలన, కలుపుగోలు తనం కలిగిన గొప్ప నాయకుడని కొనియాడటం జరిగినదని, అలాగే వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వాలని ఆకాంక్షించటం జరిగినది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావుతో పాటు ఎస్ఈలు ధర్మారావు, కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**పాల్వంచ టౌన్, జూలై 4 – ప్రభాతవార్త:**

అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. పట్టణ పరిధి శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఓ లారీ ఇసుకను శుక్రవారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు రెవెన్యూ అదికారులు పరిశీలించారు. ఇసుకను సీజ్ చేశారు. ఎవరైనా సరే అనుమతులు తీసుకొని ఇసుక రవాణా చేయాలని, అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే సహించేది లేదని అన్నారు.



## సింగరేణి ప్రధాన కార్యాలయంలో రోశయ్య జయంతి

**కొత్తగూడెం, జూలై 4 – ప్రభాతవార్త:**

సింగరేణి ప్రధాన కార్యాలయంలోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్నాటక మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. జీఎం(పర్స నల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జీఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్ హాజరయ్యారు.



ముందుగా కొణిజేటి రోశయ్య చిత్ర పటానికి ముఖ్య అతిది జీఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, యూనియన్ నాయకులు, శాఖాధిపతులు, అధికారులు, ఉద్యోగులు ఆయనకు ఘనంగా పూలమాలతో, పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా జీఎం(సేఫ్టీ) మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, తమిళనాడు కర్నాటక మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి జయంతి ఉత్స వాలను ఇక్కడ ఇంత ఘనముగా జరుపుకోవటం చాలా సంతోషముగా ఉందని, కార్పొరేట్ లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ సిహెచ్.మహేష్ కుమార్, కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎస్.వెంకటా చారి, జీఎం(పర్స నల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్, జీఎం(స్టోర్స్) పి.ఎలిషా, జీఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామి రెడ్డి, డిజిఎం(పర్స నల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువ రైతు మృతి

**ఇల్లందు టౌన్, జూలై 4, ప్రభాతవార్త:**



ఇల్లందు నుండి కొమరారం వెళ్లే మార్గంలో మామిడిగూడెం మూలమలుపు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువ రైతు మృతి చెందాడు. కొమరారం గ్రామపంచాయతీ లక్ష్మీనారాయణ తండాకు చెందిన వాంకుడోత్ వినోద్ (35) ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వృత్తిరీత్యా వ్యవసాయదారుడైన వినోద్ బైక్‌పై ప్రయాణిస్తుండగా మామిడిగూడెం మూలమలుపు వద్ద అదుపు తప్పి చెట్టును ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో అతను సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు ధృవీకరించారు. మృతుడికి భార్య,ముగ్గురు పిల్లల ఉన్నారు. కాగా ఈ ఘటనతో అతని కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిందుతునికి 20 సంవత్సరాల జైలు శిక్ష

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం,కొత్తురు గ్రామానికి చెందిన మామాడి పాపారావు (30) కి మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసు లో 20సంవత్సారాలు జైలు శిక్ష తో పాటు యాభై వేల రూపాయిల జరిమాన విధిస్తూ ఖమ్మం ఫోక్సో రెండు కోర్టు ఇన్ ఛార్జ్ ఒకటవ అదనపు జిల్లా న్యాయాధికారి కె. ఉమాదేవి శుక్రవారం తీర్పు చెప్పారు. పిర్యాది కధనం ప్రకారం తన కూతురు 13 ఆగష్టు 2023 నాడు తన ఇంటి ముందు బజార్ లో ఆడుకొనుచుండగా నిందితుడు మాయ మాటలు చెప్పి అత్యాచారం చేశాడని సత్తుపల్లి పోలీసులకు పిర్యాదు చేయగా, నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేశారు, అట్టి కేసును సాక్షులను విచారించిన న్యాయాధికారి నిందితుడి పై నేరం రుజువు కావడంతో పై విధంగా శిక్ష విదిస్తు తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ఎం. డి. ఇర్షాద్ వాదించగా, కోర్టు కానిస్టేబుల్ రవి కుమార్ ,కోర్ట్ లైజనింగ్ అధికారులు శ్రీకాంత్ , కె శ్రీనివాసరావు హోంగార్డు చిట్టిబాబు లు సహకరించారు.

## కేటీపీఎస్ 8వ దశ సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం

**పాల్వంచ టౌన్, జూలై 4 – ప్రభాతవార్త:**

పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించినారు. కేటీపీఎస్ 8వ దశ సాధన సమితి చైర్మన్ జమ్ముల సీతారామ రెడ్డి, కన్వీనర్ మంగీలాల్‌లు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడినారు, కేటీపీఎస్ 8వ దశ నిర్మాణ ఆవశ్యకతను, కేటీపీఎస్‌లో ఉన్న సదుపాయాలు, సౌకర్యాలు, ఇక్కడ ఉన్నటువంటి వనరులు సమృద్ధిగా ఉన్నందువలన పాల్వంచలో 800 మెగావాట్లు సామర్థ్యం కలిగిన 2 పవర్ ప్లాంట్ తక్కువ ఖర్చులో పూర్తవుతుందని, ఇక్కడ ప్లాంట్ నిర్మాణానికి సరిపడా భూమి, నీటి సౌకర్యం, సరిపోయేంత యాష్ పాండ్, స్విచ్ యార్డ్, రిజర్వాయర్లు, ట్రాన్స్మిషన్ లైన్లు, బొగ్గు ,రైల్వే లైను, రవాణా సౌకర్యం పూర్తిస్థాయిలో ఉన్నదని వీటన్నిటి దృష్ట్యా 8వ దశ ప్లాంటు నిర్మాణ అవసరమని తెలియజేశారు, కేటీపీఎస్ 8వ దశ సాధన సమితి తదుపరి కార్యాచరణను విలేకరులకు తెలియజేసినారు, ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.



# సికిల్‌సెల్ స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్‌మిశ్రా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సికిల్‌సెల్ వైద్యపరీక్షలను భద్రాద్రికొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్‌మిశ్రా శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో పరిశీలించారు. మండల పరిధిలోని కే.రేగుబల్లి -1 ఆశ్రమ పాఠశాల మంగువాయిబాడువా, గౌరవరం ఆశ్రమ పాఠశాలలను ఆయన సందర్శించి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్యఆరోగ్యశాఖ ద్వారా చేస్తున్న సికిల్‌సెల్ స్క్రీనింగ్ పరీక్షలను ఆయన పరిశీలించారు. తొలుత లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి -1 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చేస్తున్న సికిల్‌సెల్ స్క్రీనింగ్ టెస్టులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఇప్పటివరకు విద్యార్థులకు చేసిన పరీక్షలను పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సూచనల మేరకు అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్‌మిశ్రా సికిల్‌సెల్, ఎన్‌సీడీ ప్రాజెక్టు ఆఫీసర్ డా.మధువరన్‌తో కలిసి ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి పరీక్షలు నిర్వహించి సికిల్‌సెల్ ఐడీలు వచ్చేలా ఆన్‌లైన్ చేయాలని, జన్యుపరమైన డిసైజెస్ గుర్తించి వారికి ఐడీ వచ్చేలా చర్యలు చేపట్టాలని, తద్వారా ప్రభుత్వం ద్వారా వారికి వైద్యసదుపాయాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆ ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సికిల్‌సెల్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు ఆయన సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రుక్మాకర్‌రెడ్డి, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సావిత్రి, పలువురు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాకు న్యాయం చేయండి

**-ఐటిడిఏ పీవోకు ఆటో యూనియన్ జేఏసీ నాయకులు వినతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : మాకు న్యాయం చేయాలంటూ ఆటో యూనియన్ జేఏసీ నాయకులు శుక్రవారం ఆందోళన నిర్వహించి ఐటిడిఏ పీవో బీ.రాహుల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ జేఏసీ ప్రెసిడెంట్ మర్మం శంకర్ మాట్లాడుతూ .. ప్రభుత్వ జూనియర్ కళాశాల కాలేజ్ గ్రౌండ్ వద్ద ఎన్నో సంవత్సరాలుగా ఆటో కార్మికులందరూ యూనియన్‌గా ఏర్పడి అడ్డా ఏర్పాటు చేసుకుని కూనవరం, చింతూరు మండలాలకు ఆటోలు నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నామని, ఇటీవల ప్రభుత్వం ఉచిత మరుగుదొడ్లను ఏర్పాటు చేయగా అక్కడ ఉంటున్న ఒక పండ్ల వ్యాపారి కుటుంబసభ్యులు, మహిళలు ఆటో అడ్డ స్థలాన్ని ఆక్రమించి బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. ఈ విషయంపై ఇప్పటికే గ్రామపంచాయతీ కార్యదర్శికు, పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నో వందల కుటుంబాల జీవనాధారమైన మా కడుపు కొట్టకుండా, ఆటో కార్మికులమైన మాకు న్యాయం చేయాలని ఐటిడిఏ పీవోకు వినతిపత్రం ద్వారా విన్నవించినట్లు పేర్కొన్నారు.





# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారంమోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో అమరవీరుల స్థూపాల వద్ద జరిగిన ప్రారంభ కార్యక్రమంలో సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు, ఎం బి నర్సా రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గడ్డం స్వామి మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదవ తేదీ దేశవ్యాప్త సమ్మె నిర్వహించాలని కార్మిక ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయని అన్నారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు ఉద్యోగులు పాల్గొంటున్నారని, ఉద్యోగులు కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పోరాటాలు ఆందోళన ద్వారానే ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక నిర్ణయాలను తిప్పి కొట్టి కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, పట్టణ అనుబంధ సంఘాల రంగాల నాయకులు వై.వి.రామారావు, కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, ఎస్.అజయ్ కుమార్, అప్పారి రాము, ఏ.నరసింహాచారి, గుమ్మడి నాగరాజు, ఎస్.భూపేందర్, డి. సతీష్, ఎస్.జాకీర్ హుస్సేన్, టీ.ముత్తయ్య, జి.రామరాజు, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌వీ నాయకుల ముందస్తు అరెస్టు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : నిరుద్యోగ జేఏసీ ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఛలో హైద్రాబాద్ సెక్రటరియేట్ ముట్టడి కార్యక్రమంలో బయలు దేరనున్న బీఆర్ఎస్‌వీ భద్రాచలం నియోజకవర్గ నాయకులను పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను నొక్కలేరని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసే వరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో విద్యార్థి విభజన బీఆర్ఎస్‌వీ భద్రాచలం నియోజకవర్గ నాయకుడు కీసరి యువరాజు, భద్రాచలం నాయకులు షేక్ రోహిత్, పాషా, మెడి రవికుమార్‌లు ఉన్నారు.



# నర్సాపురం పాఠశాల విద్యార్థికి వరించిన ఐఐఐటీ సీటు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ కనపరిచి ఉత్తమమైన మార్కులు సాధించిన జీ.నిశాల్ అనే విద్యార్థికి మహబూబ్‌నగర్‌లో ఉన్న ఐఐఐటీలో సీటు సాధించాడు. నర్సాపురం హై స్కూల్‌లో పదవ తరగతి చదివి ఇటీవల పరీక్ష ఫలితాలలో 548 మార్కులు సాధించాడు. దీంతో మహబూబ్‌నగర్‌లోని ఐఐఐటీలో సీటు వచ్చింది. నిశాల్‌కు ఐఐఐటీలో సీటు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.






# భద్రాద్రి దేవస్థానంలో పటిష్ట భద్రత చర్యలు

**-రెండు రోడ్ మెటల్ డిటెక్టర్, ఆరు హ్యాండ్ మెటల్ డిటెక్టర్‌లు ఏర్పాటు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవ స్థానంలో కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి నేతృత్వంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈ మేరకు రెండు డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, ఆరు హ్యాండ్ మెటల్ డిటెక్టర్‌లను దేవస్థానం కొనుగోలు చేయగా .. శుక్రవారం దేవస్థానంలోని ప్రధాన ద్వారంల వద్ద అమర్చి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. కాగా వీటిని ఎస్పీఎఫ్ భద్రతా సిబ్బంది తమ విధి నిర్వహణలో వినియోగించనున్నారు.





# విద్యార్థులు ప్రగతికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దోహదపడాలి

**-ఎంఈవో టీ.రమ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ నందు గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి టీ.రమ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతులను ఉపాధ్యాయుల బోధనను గమనించారు. తరగతుల పరిశీలన అనంతరం ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ .. పాఠశాల పనితీరు సంతృప్తికరంగా ఉందని, సామర్థ్యాల సాధనలో వెనుకబడిన పిల్లల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషిచేసి విద్యార్థుల ప్రగతికి బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పిరాయి గూడెం గ్రామంలో గత మార్చి నెలలో జరిగిన అగ్ని ప్రమాదంలో 4 కుటుంబాలకు చెందిన ఇండ్లు విద్యుత్‌ఘాతానికి ఆహుతి అయ్యాయని, సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు రెవెన్యూ కార్యాలయం నుంచి అందాల్సిన తక్షణ సహాయం రూ.8వేలు ఇప్పటి వరకు అందలేదని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కారం నవీన్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా అసహనం వ్యక్తం చేశారు. బాధితులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కనికరం చూపడం లేదని, రాజకీయ పెద్దలు సైతం తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలు బుట్టదాఖలయ్యాయని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయం అందించే విధంగా రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని తహసిల్దార్‌ను కోరారు. అదేవిధంగా ఎవరైతే ఇండ్లు కోల్పోయాలో వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విన్నవించారు.



# అవినీతికి అడ్డాగా మారిన సింగరేణి ఎలక్ట్రికల్ విభాగం

- విచ్చలవిడిగా మోటార్లు, గీజర్ల వినియోగం
- అక్రమ కనెక్షన్ పై చర్యలు శూన్యం
- పట్టించుకోని ఎలక్ట్రీషన్లు మితిమీరిన నాయకుల జోక్యం
- చోద్యం చూస్తున్న విజిలెన్స్ విభాగం

కొత్తగూడెం సింగరేణి, జూలై 4 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో ఎలక్ట్రికల్ విభాగం అవినీతికి, నిర్లక్ష్యానికి కేంద్ర బిందువుగా మారింది అనటంలో సందేహం లేదు. కొత్తగూడెం పట్టణంలో బాబు క్యాంప్ బర్మా క్యాంప్ మొదలగు సింగరేణి క్వార్టర్స్ నీ ఆనుకుని ఉన్న ప్రైవేట్ ఇంటి యజమానులు కోటర్స్ నుంచి అక్రమంగా విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్న అటువైపు కన్నెత్తి చూడటానికి ఇష్టపడని ఎలక్ట్రికల్ అధికారులు. ఒకవేళ ఆ ఏరియా సంబంధించిన ఎలక్ట్రిషన్ విద్యుత్ సౌర్యాన్ని పట్టుకొని ఉన్నతాధికారులకు మరియు విజిలెన్స్ అధికారులకు తెలియజేసిన చర్యలు తీసుకున్నందుకు ఎందుకు వెనకాడుతున్నారో అర్థం కావట్లేదు. సింగరేణి కార్పొరేట్ వ్యాప్తంగా ఉన్న సంస్థకు సంబంధించిన క్వార్టర్స్ నందు గీజర్లు మరియు నీటిని తోడేందుకు ఉపయోగించే మోటార్లు వాడకూడదు అనే నిబంధన ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుస్తోంది. ఇటీవల అక్రమ విద్యుత్ కనెక్షన్లను తొలగించమని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వెంటనే ఆ ఉత్తలను నిలిపివేయడానికి గల కారణాలు చిదంబర రహస్యంగా మారింది. సింగరేణిలో ఏది చేయాలన్నా కొంతమంది యూనియన్ పెద్దల ఆశీస్సులు ఉంటేనే పనులు జరుగుతాయి అన్నట్టుగా ప్రచారం జరుగుతుంది. అక్రమార్కులపై చర్యలు చేపట్టకుండా కొంతమంది యూనియన్ నాయకులు పైరవీలు చేస్తున్నారని బాహాటంగా కార్మికులు చర్చించుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో కార్మికులకు సింగరేణి సంస్థ నుండి ఏది కావాలన్నా యూనియన్ నాయకుల సిఫార్సు ఉంటేనే తొందరగా పని అవుతుందని, ప్రతి విషయంలో యూనియన్ నాయకులు కలగజేసుకుని అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా అధికారుల చేతులకు కళ్ళెం వేస్తున్నారని చర్చ నడుస్తుంది. సంస్థకు నష్టం చేకూర్చే అక్రమాల్ని పసిగట్టే విజిలెన్స్ విభాగం అసలు పని చేస్తుందా లేక మొద్దు నిద్రపోతుందా అనే సందేహాలు మొదలవుతున్నాయి. విద్యుత్ అక్రమ కనెక్షన్లను పసిగట్టాల్సిన విజిలెన్స్ డిపార్ట్మెంట్ లో కొంతమంది సిబ్బంది అక్రమార్కుల వద్ద లాలోచిపడి చూసి చూడనట్టు ఉన్నారని గుసగుసలు వినపడుతున్నాయి. విద్యుత్ అక్రమ కనెక్షన్ పై ఎలక్ట్రిషన్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకున్నందుకు వెనకాడడం కోసమేరుపు. మోటార్లు గీజర్లు మొదలగు వాటిని వినియోగించడం వల్ల సంస్థకు కోట్ల రూపాయల నష్టం కలుగుతున్న అవి తమకు పట్టనట్టు అధికారులు వ్యవహరించడం శోచనీయం. అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఏళ్ల తరబడి పాతుకుపోయిన కొంతమంది అధికారులే కారణమని కార్మికు లోకం గుసగుసలాడుతుంది.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చెయ్యాలి

- ఆర్ సి హెచ్ పి నందు గేట్ మీటింగ్గేట్ మీటింగ్




రుద్రంపూర్, జూలై 4 – ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, టిబిజికేఎస్‌ల కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిహెచ్‌పి వద్ద జరిగిన గేట్ మీటింగ్లో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కొత్తగూడెం బ్రాంచ్ సహాయ కార్యదర్శి జె. గట్టయ్య, ఐఎన్టియుసి పివికె పిట్ కార్యదర్శి చిలక రాజయ్య, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, పాల్గొని సమ్మెను విజయవంతం చెయ్యాలి అని అన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే.సారయ్య మాట్లాడుతూ... కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక దిక్కున కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసే ట్రేడ్ యూనియన్ లని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది అని కేంద్ర ఈ పై మండిపడ్డారు. ఇవ్వాళ సింగరేణి సంస్థ పరిస్థితి ఏంటి ప్రశ్నించారు. ఒకప్పుడు సింగరేణి లో ఒక లక్ష పదిహేనువేల మంది కార్మికులు పనిచేవారు తరువాత 2014 తెలంగాణ ప్రభుత్వం వచ్చేసరికి 48వేల మంది కార్మికులు పనిచేవారు కానీ ఇప్పుడు 32వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు కార్మికులను క్రమం క్రమంగా కార్మికులను దగ్గించుకుంటూ వస్తూ సింగరేణి సంస్థను మెల్లగా కేంద్ర ప్రభుత్వం ప్రవతేకరణకు వైపు తీసుకెళ్తుంది అని అన్నారు. ఒకప్పుడు 52 అండర్ గ్రౌండ్ మైన్స్ ,14 ఓపెన్ కాస్ట్ లు ఉండేవి కానీ ఇప్పుడు 22అండర్ గ్రౌండ్ మైన్స్ ,8ఓపెన్ కాస్ట్ లు మాత్రమే ఉన్నాయి అన్నారు అని అన్నారు. మిగిలిన మైన్స్ అన్నిటిని ప్రైవేట్ సంస్థ లకు కట్టబెట్టి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పేరు తో వాళ్ళకి చలి చాలని జీతాలు ఇస్తూ రోజుకు 500 రూపాయలు జీతం ఇస్తూ కాంట్రాక్ట్ కార్మికులు ను 12గంటల పనిని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్న బడా పెట్టుబడిదారులను పెంచి పోషిస్తుంది అని మోదీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయి లో విమర్శించారు. ఏం ఏం డి సి ఆర్ అనే చట్టాన్ని ప్రవేశపెట్టి ఎల్ ఐ సి సంస్థనీ, పోస్టల్ సంస్థనీ, రైల్వే సంస్థనీ, కల్ ఇండియానీ, డిఫెన్స్ సంస్థనీ, ఇలా అనేక రకమైన ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ బడా బాబులకు కట్టబెడుతూ ఇప్పుడూ అదే పద్ధతి లో సింగరేణి సంస్థను కూడా ప్రవేట్ వైపు తీసుకెళ్లి నిర్వీర్యం చెయ్యాలి అని మోదీ ప్రభుత్వం చూస్తుంది అని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిట్ కార్యదర్శులు మధుకృష్ణ, కమల్, సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఎస్.నాగేశ్వరరావు, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు, రాజలపూడి సాంబమూర్తి, సురేందర్, మురళి, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

# 9న సార్వత్రిక సమ్మెకు సహకరించండి

- ప్రభుత్వ రంగ సంస్థలను తాకట్టు పెటేనఉట కేంద్రం చర్యలను ప్రతిఘటిద్దాం
- కార్మిక చట్టాల పరిరక్షణ కోసం సమ్మెను జయప్రదం చేయండి
- ఫెడరేషన్లు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ర్యాలీ



కొత్తగూడెం టౌన్, జూలై 4 – ప్రభాతవార్త:

ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ సహజ వనరుల రక్షణ, కార్మిక చట్టాల పరిరక్షణకోసం జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలనీ కోరుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ల, అసోసియేషన్ల పిలుపుమేరకు శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన సెంటర్ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని పాలకేంద్రం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎంజి రోడ్డు, పెద్దబజార్, బస్టాండ్, పోస్టాఫీసు మీదుగా బైపాస్ రోడ్డువరకు చేరింది. ర్యాలీ ప్రారంభ, ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిఐటియు జిల్లా నాయకులూ ఏజె రమేష్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు జలీల్, ఐఎఫ్టియు, టియుఎల్ఈ జిల్లా నాయకులు సంజీవ్ ఏడుకొండలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, జాతీయ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసరాల ధరలను పెంచి పేద, మధ్యతరగతివర్గాలపై పెనుభారం మోపుతోందని విమర్శించారు. కార్మిక చట్టాలను సవరించి శ్రామికుల శ్రమను యాజమాన్యాలు దోచుకునే విధంగా కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. ఈ పరిస్థితిలో జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్రానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, ఎస్ వి రమణమూర్తి, గెద్దాడు నగేష్, బండారు మల్లయ్య, భూక్యా శ్రీనివాస్, సిఐటియు నాయకులు భూక్యా రమేష్, బాలకృష్ణ, బాలరాజు, ఐఎన్టియుసి నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# డీఎంహెచ్‌వో అధ్యక్షతన జిల్లా పర్యవేక్షక సిబ్బంది సమావేశం

కొత్తగూడెం, జూలై 4 – ప్రభాతవార్త:



జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఎస్. జయలక్ష్మీ అధ్యక్షతన జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయంలో జిల్లా పర్యవేక్షక సిబ్బంది సమావేశం జరిగింది. సమావేశంలో డాక్టర్ జయలక్ష్మీ ఫ్రంట్‌లైన్ ఆరోగ్య కార్యకర్తల పనితీరు. ప్రభావాన్ని బలోపేతం చేయడానికి అన్ని పర్యవేక్షక సిబ్బంది ప్రభావవంతమైన పర్యవేక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కొనసాగుతున్న ఆరోగ్య కార్యకలాపాలను సజావుగా అమలు చేయడానికి అన్ని సిబ్బంది తమ ప్రధాన కార్యాలయంలోనే ఉండాలని కూడా ఆమె ఆదేశించారు. ప్రస్తుతం నాన్‌కమ్యూనికబుల్ వ్యాధులు. సికిల్ సెల్ అనీమియా కోసం కమ్యూనిటీ స్క్రీనింగ్‌పై దృష్టి సారించి, అన్ని శిశువులకు యాంటెనటల్ కేసుల నమోదు. రోగనిరోధక కవరేజీని 100 సాధించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ స్పందన, డాక్టర్ పుల్లా రెడ్డి, అలాగే నాగభూషణం, బి. సోమ్లా నాయక్, అన్ని జిల్లా స్థాయి పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# ఈ నెల 6వ తేదీన జరుగు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు

- ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ జే.బీ.శౌరీ

కొత్తగూడెం టౌన్, జూలై 4 – ప్రభాతవార్త:



ఈ నెల 6వ తేదీన సాయంత్రం 3గంటలకు కొత్తగూడెం క్లబ్ నందు ప్రజాకవి, ప్రకృతి కవి, తెలంగాణ ప్రభుత్వ అవార్డు గ్రహీత జయరాజ్, అంబేద్కర్ వాదులు, సామాజిక ఉద్యమ కారులు, ప్రకృతి ప్రేమికులకు ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో జరుగు సన్మాన కార్యక్రమంలో ప్రతీఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ జే.బీ.శౌరీ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడెం పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల్లో ప్రజాకవిగా, సామాజిక ఉద్యమ కారులుగా, అంబేద్కర్ వాదులుగా, ప్రకృతి ప్రేమికులుగా అదేవిధంగా మహాత్మా ఫూలే, అంబేద్కర్ గారి ఆలోచనా విధానంతో సమాజంలో ఉన్న వర్గాలన్నింటికీ, ముఖ్యంగా అట్టడుగువర్గాల వారి హక్కుల పరిరక్షణ కోసం, సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తున్న వారికి కొత్తగూడెం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, విశిష్ట అతిథులుగా ఇల్లందు, వైరా శాసన సభ్యులు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, గౌరవ అతిథి సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్‌లు హాజరవుతారని కావున మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, కార్మిక, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఇక సెలవు....

- ఎన్నో పురుళ్ళు పోసిన వెంకమ్మ గుండెపోటుతో మృతి
- గ్రామంలో విషాద ఛాయలు





వెంకమ్మ ఫైల్ ఫోటో

చంద్రుగొండ ప్రభాతవార్త :

ఈ తాలూకాలో తాళ్లపల్లి వెంకమ్మ అంటే తెలియని వారు ఉండరు అనుకుంటా గత 40 ఏళ్ల క్రితం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవేట్ గా మండల ప్రజలకు సేవలు అందించిన ఆమె అప్పట్లోనే ఆస్పత్రికి వచ్చిన గర్భిణీలు ప్రసవ సమయంలో డాక్టర్ తో పాటు 10 సంవత్సరాలకు పైగా. నార్మల్ డెలివరీలు చేస్తూ రాను రాను అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో జీతభత్యాలు ఇవ్వకపోవడంతో ఆసుపత్రికి వెళ్లడం మానేసింది. అప్పటికే మండలంలో 10 సంవత్సరాలకు పైగా ఆసుపత్రిలో సేవలందించిన వెంకమ్మ మండలంలో అందరికీ పరిచయం కావడంతో మండలంలో ఏ ఊరిలో గర్భిణి స్త్రీలు కు ప్రసవ సమయంలో గుర్తొచ్చేది వెంకమ్మ నే . ఆమెను తీసుకు వెళ్లే అందుకు సరైన రవాణా సదుపాయం లేకపోయినా కాలినడకన పోయి డెలివరీలు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి ఆమె చెయ్యి పడితే చాలు నార్మల్ డెలివరీ చేసి తల్లి బిడ్డను కుటుంబ సభ్యులకు అప్పజెప్పి ఆమె చేసిన సేవ గాను వారు ఏమైనా ఇస్తే తీసుకోవడం లేకపోతే లేదు వెంకమ్మ చెయ్యి పడితే చాలు అనే రీతిలో ప్రజల్లో నమ్మకం కలిగేలా ఆప్యాయంగా పలకరిస్తూ అందరితోను . అందరిలో కలిసిపోయే తాళ్లపల్లి వెంకమ్మ పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం చంద్రుగొండ మండలం చంద్రుగొండ అంబేద్కర్ నగర్ కాలనికు చెందిన తాళ్లపల్లి కాంతయ్య భార్య వెంకమ్మ దంపతులకు నవమాసాలు లాగా 9 మంది సంతానం అందులో ఐదుగురు అమ్మాయిలు కాగా నలుగురు అబ్బాయిలు అందరికీ పెళ్లిళ్లు అయి స్థిరపడ్డారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండగా ఐదు సంవత్సరాల క్రితం కాంతయ్య మృతి చెందగా వెంకమ్మ గురువారం అర్ధరాత్రి గుండె పోటు రావడంతో కొత్తగూడెం ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందింది వయసు 80 సంవత్సరాలు. వెంకమ్మకు చిన్నతనంలోనే పెళ్లి కావడంతో ఒకరి తర్వాత ఒకరు సంతానం కలగడం 8 మందికి జన్మనిచ్చింది . కాగా ఎవరు లేని మరో మగ బిడ్డను సాకీ పెద్ద చేసి సొంత బిడ్డలా భావించి తనకు 9 మంది సంతానం అంటూ చెప్పుండేది అలాంటి వెంకమ్మ మండలంలో సుమారు 1000 మందికి పైగా గర్భిణీలకు సుఖప్రసవం చేసి ఉంటారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. అందులో ఎందరో పెద్దవాళ్లై పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధించి విదేశాలలో స్థిరపడి ఉన్నారని తెలిపారు. అంతటి చల్లని తల్లి వెంకమ్మ ఇక లేరు అని నిజాన్ని మండల ప్రజలు నమ్మలేకపోతున్నారు. శుక్రవారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అలాంటి పుణ్య మూర్తి భౌతి ఖాయాన్ని సందర్శించి మండలంలో ఏ నాయకులు నివాళులు అర్పించకపోవడం బాధాకరముగా ఉంది. జన్మనిచ్చిన తల్లుల కంటే ముందుగా వెంకమ్మ చల్లని చేతులలో నుండి ఈ లోకానికి పరిచయం చేసిన ఆ మహాత్మ తల్లి ఆత్మ శాంతి చేకూరాలని మనమందరం కోరుకుందాం....

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

పాల్వంచ టౌన్, జూలై 4 - ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ పాల్వంచ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ అల్లూరు సెంటర్‌లోని ఆయన విగ్రహా ఆవరణలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో కార్యకర్తలతో కలిసి స్వచ్ఛభారత్ నిర్వహించి,ఆయన విగ్రహాన్ని శుభ్రపరిచారు. అనంతరం ఆయన విగ్రహానికి బైరెడ్డి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన్యం వీరుడు స్వాతంత్రం కోసం బ్రిటీష్ వారితో పోరాడి తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలాడని కొనియాడారు. నేటి యువత ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాల్వంచ అల్లూరి సెంటర్ లో ఆయన కాంశ విగ్రహాన్ని పున ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల చెర్వు శ్రీనివాసరావు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లోజు నాగరాజు, అలవాల సందీప్, పట్టణ ఉపాధ్యక్షుడు తాటికొండ కళ్యాణ్, జిల్లా నాయకులు సర్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

పాల్వంచ టౌన్, జూలై 4 - ప్రభాతవార్త:



శుక్రవారం హైదరాబాద్‌లో జరుగనున్నకాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో పాల్వంచ నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. 12కార్లు, 3 బస్సులలో సుమారు 150 మంది కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్‌టీఏ మెంబర్ బాదర్ల జ్యోషి కుమార్, కాంగ్రెస్ నాయకులు పై. వెంకటేశ్వర్లు, కాపా శ్రీను, వాసం మంగయ్య, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కలగట్ల నాగి రెడ్డి, సామా వెంకట్ రెడ్డి, షేక్ బాషా, బోదా శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, నందిని, వాసుమల్ల సుందర్ రావు, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, చౌగాని పాపారావు, భూక్యా రాములు, బండి నాగరాజు, తండా సూరయ్య, బండారి వేణు, భూక్యా ప్రసాద్, బాలాజీ, ఎలికా వెంకట్రావు, బూశెట్టి సాంబయ్య, వీరూ, పిల్లవాగు పాపారావు, బరిపటి ఆనంద్, ప్రభాకర్, సోమయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ పృథ్వి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం

- ఆందోళనకు దిగిన పేషంట్ బంధువులు
- ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు

పాల్వంచ క్రైం, జూలై 4 - ప్రభాతవార్త:



పాల్వంచలోని పృథ్వి ఆసుపత్రి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇటీవల ఓ మహిళ అనారోగ్యంతో పృథ్వి ఆసుపత్రిలో చేరగా, చికిత్స సమయంలో సెలైన్ ఎక్కిస్తుండగా ఆమె కుడిచేయి వాపునకు గురైంది. దీంతో మరో చేతికి సెలైన్ ఎక్కించగా, రెండు చేతులకు తీవ్ర ఇన్ఫెక్షన్ సోకింది. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా, అక్కడి వైద్యులు చికిత్స అందించడానికి నిరాకరించారు.అనంతరం బాధితురాలు మరో ఆసుపత్రిలో చికిత్స పొంది పాల్వంచకు చేరుకున్నారు. జరిగిన విషయంపై పృథ్వి ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రశ్నించేందుకు కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆసుపత్రిలో జరిగిన నిర్లక్ష్యం గురించి వివరించగా, ఇరుపక్షాల పెద్దమనుషుల సమక్షంలో చికిత్స ఖర్చులను భరిస్తానని ఆసుపత్రి వైద్యులు హామీ ఇచ్చారు. అయితే, ఆ తర్వాత వైద్యులు మాట మార్చడంతో బాధితులు ఆందోళనకు దిగారు.వైద్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసుల సూచనతో బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనతో పృథ్వి ఆసుపత్రిలో వైద్య నిర్లక్ష్యం మరోసారి బయటపడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పృథ్వి హాస్పిటల్ లో జరిగిన ఘటనపై వైద్యాధికారులు జిల్లా కలెక్టర్ దృష్య సారించి ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా చూసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## తండ్రి ఆస్తిలో వాటా కావాలి

- న్యాయం చేయాలని నిరసన తెలిపిన మొదటి తల్లి పిల్లలు

ములకలపల్లి, జూలై 4 ప్రభాతవార్త:




తండ్రి ఆస్తిలో వాటా ఇచ్చి న్యాయం చేయాలని మొదటి తల్లి పిల్లలు నిరసన తెలిపిన సంఘటన మండల కేంద్రమైన ములకలపల్లి డీసీసీబీ బ్యాంకు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి మొదటి తల్లి పిల్లలు పువ్వాల సాయి, జ్యోతి అనే బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... ములకలపల్లికి చెందిన తమ తండ్రి పువ్వాల కొండలరావు తల్లి సీతాదేవిని వివాహం చేసుకున్నారు. 20 ఏళ్ల క్రితం తన తల్లి ఆరోగ్యం క్షీణించడంతో తండ్రి పట్టించుకోకపోవడంతో మృతిచెందింది. అయితే తన తల్లి ఆస్తికి సంబంధించి డీసీసీబీ కార్యాలయానికి కూడా పెట్టడంతో ఇక్కడి వాటాతో పాటు తమ తల్లి ఆస్తికి సంబంధించిన ఆస్తులను మాకు వాటాగా ఇవ్వాలని నిరసనకు దిగారు. అంతేకాకుండా తమ తల్లి మృతిచెందిన నాటి నుంచి ఇప్పటివరకు తండ్రిగా ఉన్న కొండలరావు, సవతి తల్లి పట్టించుకోలేదని పూర్తిగా తమ నానమ్మ కనకమ్మపైనే ఆధారపడాల్సి వచ్చిందని ఆరోపించారు. అయితే ఇప్పుడు నానమ్మ ఆరోగ్యం క్షీణించిందని, మా పోషణ, భవిష్యత్ నిమిత్తం తల్లిదండ్రుల నుంచి వచ్చే వాటాను మాకు ఇవ్వాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా డీసీసీబీ బ్యాంకు మేనేజర్ సతీష్ ఖాతాదారులకు ఇబ్బంది కలిగించడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలపడంతో వారు ఫోన్లో బాధితులతో మాట్లాడి ఏదైనా ఉంటే మీ కుటుంబసభ్యులు చూసుకోవాలని, ఖాతాదారులు వచ్చే కార్యాలయానికి ఇబ్బందులు కలగించొద్దని చెప్పడంతో నిరసన విరమించారు. తన తండ్రి, సవతి తల్లి నుంచి మమ్ములను రక్షించాలని, తల్లిదండ్రుల వాటాను మాకు అప్పగించి న్యాయం చేయాలని విలేకరుల ఎదుట వాపోయారు.

## దివంగత నేత కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమం



అన్నపురెడ్డిపల్లి, జూలై 04, ప్రభాతవార్త:

దివంగత కాంగ్రెస్ నేత.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి. రాజకీయరంగంలో తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందించిన కొణిజేటి రోశయ్య 92వ జయంతిని పురస్కరించుకొని. అన్నపురెడ్డిపల్లి మండలంలోని తహశీల్దార్ కార్యాలయం,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొణిజేటి రోశయ్య చిత్రపటంకు అధికారులు,సిబ్బంది పూలు వేసి నివాళులర్పించారు.శుక్రవారం నిర్వహించిన జయంతి కార్యక్రమంలో తహశీల్దార్ జి వుల్లారావు,నయాబ్ తహశీల్దార్ జగదీశ్వరి,గిర్దవర్ కొప్పుల మధుసూదన్ రావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్టెల్లా నిమిలీత,హౌసింగ్ ఏఈ రాము,ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీఓ కె ప్రమీల,ఇంజనీరింగ్ కన్సల్టెంట్ వెంకటేశ్వరరావు, ఏఎస్ఓ దుర్గారావు,రికార్డ్ అసిస్టెంట్ వీరేశం,జూనియర్ అసిస్టెంట్ బాబు ఖాన్,జూనియర్ అసిస్టెంట్ ఎన్ వెంకటేశ్వర్లు,ఎల్డిసి శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్లు రవేంద్ర,యాకుబ్,వెంకటభిక్షం,పలువురు సిబ్బంది,ప్రజలు ఉన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాలు పంపిణీ

మధిర జూలై 4 ప్రభాతవార్త :

ఆశాజ్యోతి ఫౌండేషన్ సౌజన్యంతో శుక్రవారం గిశిలీ ఖమ్మంపాడు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులు కోన లక్ష్మీ మోహన్ రావు మధిర మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ వై. ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు వేలాది రూపాయలు విలువ చేసే స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్ అందించినందుకు ఆశాజ్యోతి ఫౌండేషన్ వారికి మండల విద్యాశాఖ తరుపున ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోన లక్ష్మీ మోహన్ రావు మాట్లాడుతూ ఆశాజ్యోతి ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పాఠశాలల్లో



వేలాది మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్ ప్రతి సంవత్సరం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారులంతా బాగా చదువుకుని తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మోహన్ రావు మాధవరపు నాగేశ్వరరావు కుదుముల వెంకట్రామి రెడ్డి బంక.మాణిక్యమ్మ ,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మువ్వ వెంకయ్యబాబు,గ్రామస్థులు కళ్యాణపు రాజా ఉపాధ్యాయులు మదార్, రామచంద్రారెడ్డి,బ్రహ్మ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న,సునీత, జమీర్, పాల్గొన్నారు.




# కౌలు రైతులను మరిచిపోవద్దు

## - ప్రభుత్వాన్ని హితవు పలికిన కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కు

బోనకల్, ప్రభాతవార్త :



భూమి లేకపోయినా రైతు అన్నదాతే. కానీ ప్రభుత్వం మాత్రం కౌలు రైతుల జీవితాన్ని పట్టించుకోవడం లేదు. ఇటీవల జరిగిన ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు రైతు భరోసా అందిస్తానని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటికీ ఆ భరోసా అమలులోకి రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కుల రామారావు గోవిందపురం లో మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను ప్రభుత్వం తక్షణమే నిలబెట్టుకోవాలి. కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. వేసవిలో సాగు ప్రారంభమైనా ఇప్పటి వరకు నిధులు విడుదల కాలేదు. రైతులు అప్పుల ఊబిలో నలిగిపోతున్నారు" రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలన్నీ భూమి యజమానులకే పరిమితమవుతున్నాయి. నిజంగా సాగు చేసేది కౌలుదారే అయినా, ఆయనకు ఒక్క రూపాయి ప్రయోజనం కూడా అందడం లేదు. ఇది తీవ్ర అన్యాయం," అని కౌలు రైతులకు పెట్టుబడి సాయం వెంటనే అందించాలి అని అన్నారు పంట పండినా నష్టమే మిగిలే పరిస్థితి కౌలు రైతులకి వస్తుంది అన్నారు ఒక్క ఎకరానికి రూ. 20,000 నుంచి 30,000 వరకు కౌలు చెల్లించాల్సి వస్తుంది అన్నారు ఎరువులు, విత్తనాలు, మందులు అన్ని ఖర్చులు కౌలు రైతు భుజాలపై పడుతుంది అన్నారు పంట నష్టానికి పరిహారం రావటం లేదు ప్రభుత్వ పథకాలలో ఎక్కడా కౌలు రైతు పేరు లేదు అన్నారు గిట్టుబాటు ధర దొరకక అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు "ప్రభుత్వ అధికారులు వెంటనే గ్రామాల్లో సర్వే నిర్వహించి, కౌలు రైతుల వివరాలను నమోదు చేసి, రైతు భరోసా పథకం లబ్ధిని వారికి అందేలా చర్యలు తీసుకోవాలి కౌలుదారులకు అధికారిక గుర్తింపు ఉండాలి అని రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలలో చేర్చాలు చెయ్యాలి అని కౌలుదారులకు ప్రత్యేక పాస్‌బుక్ జారీ చెయ్యాలి అని పంట నష్టాలకు పూర్తి పరిహారం కల్పించాలి అని రుణ మాఫీ పథకాల్లో అర్హత కల్పించాలి అని కౌలు రైతులకు విత్తనాలు, ఎరువుల పై సబ్సిడీ అందించాలి అని అయినా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు సిపిఐ నాయకులు ఆకెన్ పవన్ కౌలు రైతులు చింతలచెరువు మదారయ్య పుచ్చకాయల తిరపయ్య తదితరులు కౌలు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

మధిర జూలై 4 ప్రభాతవార్త :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధిగా నాలుగు దశాబ్దాల పాటు నిర్విరామంగా ప్రజా జీవితంలో ఉండి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన గొప్ప రాజనీతిజ్ఞుడు కొనిగేటి రోశయ్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి కుంచం మల్లీశ్వరి, చారుగుండ్ల నరసింహమూర్తి, మాధవరపు



నాగేశ్వరరావు, మిరియాల రమణ గుప్త, కుంచం కృష్ణారావు, కపిలవాయి జగన్ మోహన్ రావు, పల్లపోతు ప్రసాదరావు, గుండేల ముత్తయ్య, మాధవరపు రమేష్ బాబు, మహంకాళి శ్రీనివాసరావు, వేములపల్లి విశ్వనాథం, కోన శ్రీనివాస రావు, కొత్త మాసు వెంకటేశ్వరరావు, భవిరిశెట్టి సాంబశివరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, నంబూరు మురళి, దాచేపల్లి రాము, పల్ల పోతుల గోపాలకృష్ణమూర్తి,తదితర ఆర్యవైశ్య ప్రముఖులు, కళ్యాణ మండప కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మధిర జూలై 4 ప్రభాతవార్త :

హైదరాబాదులో ఎల్బీ స్టేడియం వేదికగా జరగనున్న కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనం కు మధిర మండలం నియోజకవర్గ పరిధి నుండి పెద్ద ఎత్తున శ్రేణులు తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిర మండలం పట్టణం నుండి బస్సుల లో బయలుదేరగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు నిడమానూరు వంశీకృష్ణ, దుంప వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి



రవికుమార్ రమణ నాయక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఉద్దండయ్య కరివేద రాంబాబు షేక్ జహంగీర్ మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షులు మధిర డివిజనల్ అధ్యక్షులు మండల కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్లారు.

# కలెక్టరేట్ కొణిజేటి రోశయ్య జయంతి

## - నివాలులర్పించిన కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 4 – ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, కర్షక నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యత, విషయ స్పష్టతతో ఏ పనినైనా నిబద్ధతతో చేసి తెలుగుజాతి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి కీర్తిశేషులైన కొణిజేటి రోశయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం పాటు ఆర్థిక మంత్రిగా పనిచేసి బడ్జెట్ కూర్పులో ఘనపాటిగా పేరుందిన మహా నాయకుడు కొణిజేటి రోశయ్య అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు ఐ డి ఓ సి సమావేశ మందిరంలో మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 92 వ జయంతి సందర్భంగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య 1933వ సంవత్సరం జూలై 4 న గుంటూరు జిల్లా వేమూరు గ్రామంలో ఆదెమ్మ, సుబ్బయ్య దంపతులకు జన్మించారని, గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్ మరియు వాణిజ్య శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశారని, ఆంధ్ర ఉద్యమంతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, 1968 నుండి 1980 సంవత్సరం వరకు శాసనమండలి సభ్యులుగా ఎన్నికయ్యారు. తొలిసారిగా మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో రోడ్లు భవనాలు,



రవాణా శాఖ మంత్రిగా పనిచేసి ఆ తర్వాత అనేక ముఖ్యమంత్రుల మంత్రి వర్గాలలో పలు కీలకమైన శాఖలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలిలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఉన్న రోశయ్య 2009 సెప్టెంబర్ 3 నుండి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2011 ఆగస్టు 31న రోశయ్య తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. 2016 ఆగస్టు 30 వరకు తమిళనాడు గవర్నర్ గా తన సేవలు అందించారని, అటువంటి మహనీయుడుని స్మరించుకుంటూ మనమందరం పట్టుదలగా పనిచేసి మన ఉద్యోగ ధర్మాన్ని గిరిజన ప్రజల సంక్షేమానికి పాటుపడాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, బీసీ వెల్ఫేర్. ఇందిరా, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక

మధిర జూలై 4 ప్రభాతవార్త :

మధిర మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. మండల అధ్యక్షురాలుగా అంగడాల పార్వతి రెండోసారి ఎన్నికయ్యారు కార్యదర్శిగా యడవల్లి శ్రీధర్, కోశాధికారిగా చల్లాకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్వతీ మాట్లాడుతూ, తొలిసారి ఎన్నికైన తర్వాత మండలంలోని ఫోటోగ్రాఫర్లకు అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ఇదే పరంపరను కొనసాగిస్తూ ఫోటోగ్రాఫర్స్ సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.







# డీఎంహెచ్‌వోను సన్మానించిన జోగారావు

కొత్తగూడెం టౌన్, జూలై 4 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి. ఎం.హెచ్.ఓ.గా నూతన బాధ్యతలు స్వీకరించిన డా.జయలక్ష్మిని మాదిగ జే.ఏ. సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ.డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్,



జిల్లా కబడ్డీ అసోసియేషన్ కో కన్వీనర్ మోదుగు జోగారావుకలెక్టరేట్‌లో కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి,గిరిజన ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ వర్షాకాలంలో ప్రజలకు వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడంలో, ముందుగా ప్రజలకు వచ్చే వ్యాధుల పట్ల చైతన్యం పరచాలని కోరుతూ, మా జిల్లాకు మీరు గొప్పగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ ఘనంగా సన్మానించారు.

# ఆగని అక్రమ ఇసుక రవాణా

-అక్రమంగా నిల్వ ఉంచిన అదనపు ఇసుక డంపులు
-అక్రమ ఇసుక వ్యాపారులకు కాసుల వర్షం.!!
-నిద్ర మత్తులో అధికార వ్యవస్థ
-ఇసుక అక్రమ రవాణాపై జిల్లా కలెక్టర్‌ని ఆశ్రయించిన బానోత్ రవి

**తిరుమలాయపాలెం, జూలై 04 (ప్రభాత వార్త):**
ఇసుక వ్యాపారులకు ఇందిరమ్మ ఇళ్ల కాసులు కురిపిస్తున్నాయి. అడ్డగోలు సంపాదనకు మార్గం సుగమం చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇసుకాసురుల జేబులు నింపుతోంది. ఇసుక రవాణాకు రాచమార్గం దొరికిందన్న సంతోషంలో అక్రమ ఇసుక వ్యాపారం చేసే కొందరు మాజీ ప్రజా ప్రతినిధులు అధికార బలంతో అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దర్జాగా ఇసుక వ్యాపారం చేస్తున్నారు. అక్రమ ఇసుక ట్రాక్టర్లకు అధికారుల అండదండలు భారీగానే లభిస్తున్నాయని వారి విధి నిర్వహణతో స్పష్టమవుతోంది. తిరుమలాయపాలెం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో భారీగానే ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే, మరోవైపు రెవెన్యూ అధికారులు కూడా అధికార పార్టీకి చెందిన నాయకులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముజాహిద్ పురం,కాకరవాయి, మూలమద్రి తండా పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను ఉచితంగానే తీస్తున్నా, ఇసుక వ్యాపారులు మాత్రం వేలాది రూపాయలు లబ్దిదారుల వద్ద దండుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ. 5,500ల నుంచి రూ. 7,500ల వరకు అమ్ముకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాల్సిన పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖలకు చెందిన అధికారులు ముందుగానే వారు అడిగినంత ముడుపులు ముట్టజెప్పడంతో వారు చూసీ చూడనట్లు వదిలేస్తున్నా రనే ఆరోపణ లు వెల్లువెత్తుతున్నాయి. పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎవరికీ భయపడకుండా నిర్భీతిగా పట్టపగలే జోరుగా ఇసుకను తరలిస్తున్నారు. అంతేకాకుండా ముందు జాగ్రత్త కోసం అక్రమంగా అనేక ఇసుక ర్యాంపులను ఏర్పాటు చేసుకున్నప్పటికీ, అందులో కూడా ఆ నాయకుడిదే హవా అని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.







**-ఆ ఒక్కో గ్రామంలో 30 నుంచి 35కి పైగా ట్రాక్టర్లు**

గతంలో 5 నుంచి 10 ఎకరాల వరకు వ్యవసాయ పొలం ఉంటే కూడా ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు ఆలోచించేవారు. ఊరికొక్కటి కూడా అప్పట్లో ట్రాక్టర్ ఉండేవి కావు. ట్రాక్టర్ ఉన్న రైతు అంటే గ్రామంలో అదో హోదా ఉండేది. కానీ, ఇప్పుడు ట్రాక్టర్ అవసరానికి అర్థమే మారిపోయింది. వ్యవసాయ పనులకు తక్కువ, ఇసుక రవాణాకు ఎక్కువ అన్న చందంగా ట్రాక్టర్ ఉపయోగం పెరిగిందంటే ఆశ్చర్యపోవాల్సిన పని లేదు.! ముఖ్యంగా ముజాహిద్ పురం,కాకరవాయి ఆ రెండు గ్రామాలలో 70కి పైగా ట్రాక్టర్లు ఉన్నాయంటే ఆచర్యపోవాల్సిన పనిలేదు. ఈ ట్రాక్టర్లను అన్నింటిని ఇసుక అక్రమ రవాణా కోసం వినియోగిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి.వ్యవసాయ పనుల కోసం పొద్దంతా కష్టపడితే రాని డబ్బులు ఇసుక రవాణాలో వస్తుండటంతో అందరూ ఇసుక రవాణావైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో గ్రామాల్లోని ట్రాక్టర్ యజమానులంతా సిండికేట్‌గా ఏర్పడి, అధికారుల సహకారంతో ఇసుక మాఫియాను అడ్డూ అదుపు లేకుండా నడిపిస్తున్నారు.

**-అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.!**

ముజాహిద్ పురం,కాకరవాయి, మూలమద్రి తండా పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలింపును తక్షణమే అరికట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి తిరుమలాయపాలెం మండలం బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బానోత్ రవి ఫిర్యాదు చేశాడు. కాకరవాయి, ముజాహిద్ పురం,మూల మద్రి తండా శివారులో ప్రవహిస్తున్న పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండటంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, డ్రై ఏరియా నుంచి ఇసుక తరలించకూడదని జిల్లా కలెక్టర్ కు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల తాసిల్దార్, పోలీస్, మైనింగ్ అధికారులు కూడా వారికి పరోక్షంగా సహకరిస్తున్నారాని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## వ్యాపార విస్తరణ చర్యల్లో సింగరేణి అగ్రభాగంలో నిలవాలి

- కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉత్పత్తికి ఎన్.ఎఫ్.టి.డి.సి తో సింగరేణి ఒప్పందం
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

**కొత్తగూడెం, జూలై 4 – ప్రభాతవార్త:**
ఇప్పటివరకు బొగ్గు, థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో రాణిస్తున్న సింగరేణి సంస్థ రాబోయే కాలంలో తన వ్యాపార విస్తరణ చర్యలను కీలక ఖనిజాలు, అరుదైన భూ మూలకాల (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) ఉత్పత్తి రంగంలోనూ చేపట్టి దేశంలో అగ్రగామిగా నిలవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖకు చెందిన ప్రముఖ పరిశోధన విస్తరణ సంస్థ నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్ (ఎన్.ఎఫ్.టి.డి.సి) తో కీలక ఖనిజాలు మరియు అరుదైన భూ మూలకాల పరిశోధన మరియు ఉత్పత్తిపై సింగరేణి కాలరీస్ కంపెనీతో ప్రాథమిక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుతున్న దేశ అవసరాల రీత్యా కీలక ఖనిజ రంగంలోకి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రవేశించాల్సిన అవసరం ఉందని, కీలక ఖనిజాల ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు సహకరించాలన్నారు. సింగరేణి సంస్థ లో గల కొన్ని ఓపెన్ కాస్ట్ గనులలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్ లోనూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల కొన్ని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు కనుగొనడం జరిగిందని, దీనిపై మరింత విస్తృత పరిశీలన జరిపి ఈ మూలకాలను వెలికి తీసే ప్రక్రియ కోసం ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ... రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సూచన మేరకు ఇప్పటికే కీలక ఖనిజ రంగంలోకి సింగరేణి సంస్థ ప్రవేశించడానికి నిర్ణయించిందని, కన్సల్టెన్సీ ఏజెన్సీలను కూడా నియమించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర గనుల శాఖ జాయింట్ సెక్రెటరీ శ్రీ వివేక్ కుమార్ బాజ్ పేయి మాట్లాడుతూ ఖనిజ్ విదేశ్ ఇండియా లిమిటెడ్ ద్వారా సింగరేణి విదేశీ విస్తరణకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంకా సింగరేణి డైరెక్టర్లు వెంకటేశ్వర్లు (పి పి), గౌతమ్ పొట్రు (పర్సనల్), ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభాని, ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# పర్యావరణానికి, ప్రజలకు మేలు కలిగేలా సింగరేణి

- మైనింగ్ భూగర్భ జలాల పెంపుదలకు 'నీటి బిందువు- జలసింధువు'
- మూతపడిన గనుల భవంతులలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు
- అంతర్జాతీయ మైనింగ్ సదస్సులో సింగరేణి చర్యలను వివరించిన సీఎండీ




**కొత్తగూడెం, జూలై 4 – ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థ తన బొగ్గు తవ్వకాలను పర్యావరణానికి నష్టం కలగకుండా, సమీప ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా నిర్వహిస్తోందని, సంస్థ అభివృద్ధితో పాటు స్థానిక ప్రజల, సమీప ప్రాంతాల అభివృద్ధికి కూడా పెద్దపీట వేస్తోందని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ మైన్ క్లోజర్ పద్ధతుల ద్వారా పర్యావరణహిత, బాధ్యతాయుత మైనింగ్ అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన సింగరేణి తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ అవలంబిస్తున్న విధానాలను వివరించారు. సింగరేణి సంస్థ పర్యావరణకు హాని కల్పించని సర్ఫేస్ మైనర్, ఇన్ పిట్ క్రషర్, డ్రాగ్ లైన్, కంటిన్యూయస్ మైనర్, లాంగ్ వాల్ వంటి మైనింగ్ టెక్నాలజీలని వినియోగిస్తుందని, నిబంధనల ప్రకారం మొక్కలు నాటుతూ వనాలుగా పెంచుతోందన్నారు ఇప్పటికే 7 కోట్ల 76 లక్షల మొక్కలను నాటడం జరిగింది అన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ నుంచి వచ్చే సుమారు 1,205 లక్షల కిలో లీటర్ల నీటిలో కంపెనీ అవసరాలు పోగా మిగిలిన 820 లక్షల కిలో లీటర్ల నీటిని స్థానిక ప్రజల అవసరాల కోసం వినియోగించడం జరుగుతుందని, వీటిలో 465 లక్షల కిలో లీటర్ల నీటిని సమీపంలోని చెరువులు, కుంటలలోకి పంపించడం జరుగుతుందని మిగిలిన 330 లక్షల కిలో లీటర్ల నీటితో స్థానికులు తమ పంట పొలాలను సాగు చేస్తున్నారని తెలిపారు. మొత్తం మీద సింగరేణి సంస్థ అందించే నీటితో 13,625 ఎకరాలలో సేద్యం జరుగుతుందన్నారు. అలాగే భూగర్భ జలాల పెంపుదల కోసం నీటి బిందువు జల సింధువు అనే కార్యక్రమాన్ని చేపట్టి 62 కొత్త చెరువులను నిర్మించడం జరిగిందని, 45 పాత చెరువుల్లో పూడిక తొలగింపు చేపట్టామన్నారు. పాత గనులకు సంబంధించిన భవనాలలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లను ప్రారంభించడం జరిగిందన్నారు సింగరేణిలోని ఖాళీ ప్రదేశాల్లో ఇప్పటికే 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, రెండవ దశ ప్లాంట్లు పూర్తయిన తర్వాత సింగరేణి సంస్థ నెట్ జీరో కార్బన్ ఎమిషన్ కంపెనీగా గుర్తింపు పొందనున్నదని పేర్కొన్నారు. మొత్తం మీద సింగరేణి సంస్థ పర్యావరణానికి కట్టుబడి, స్థానిక ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలను చేపట్టిందని వీటిని ఇకపై కూడా కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి 1 ఓపెన్ కాస్ట్ మూసివేసిన తర్వాత చేపట్టిన పర్యావరణ చర్యలపై ఒక లఘు డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ప్రదర్శించారు. సింగరేణితో పాటు కోల్ ఇండియా నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ వారు , టాటా స్టీల్ కంపెనీ, వేదాంత, హిందాల్కో, ఎన్ఎండిసి వంటి ఇతర సంస్థలు, కొన్ని విదేశీ సంస్థలు తాము చేపడుతున్న మైన్ క్లోజర్ ప్లాన్ లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సదస్సులో ఛైర్మన్ తో పాటు సింగరేణి తరపున డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మ్యూజియం గురించి విస్తృత ప్రచారానికై పీవో కసరత్తులు

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం పర్యాటకులు, శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల ఆదరణతో దిగ్విజయంగా నడుస్తున్నదని మరింత ప్రాముఖ్యం లోకి తేవడానికి సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన కళాఖండాల బ్యానర్లు రూపొందిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం ట్రైబల్ మ్యూజియంనకు భక్తులు మరియు పర్యాటకులు సులువుగా అడ్రస్ తెలుసుకుని మ్యూజియంను సందర్శించడానికి భద్రాచలం పట్టణంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం, అన్నదాన సత్రం, గోదావరి కరకట్ట మరియు భక్తులు అధికంగా బస చేసే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత తరం గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలతో రూపొందించిన ట్రైబల్ మ్యూజియం వర్షం పడిన రోజు మినహా ప్రతిరోజు సందర్శకులు మ్యూజియంను తిలకిస్తున్నారని అన్నారు. సందర్శకులు భక్తులు ట్రైబల్ మ్యూజియం చరిత్రను పూర్తిస్థాయిలో తెలుసుకొని సందర్శించడానికి మ్యూజియమునకు సంబంధించిన కటౌట్లు మరియు వాటి చరిత్ర బ్యానర్స్ ముఖ్యమైన కూడలల్లో త్వరలో అమర్చుతామని ఆయన అన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లోని మహనీయుల విగ్రహాలను సందర్శించి వాటికి ఏమైనా మరమ్మతుల అవసరమైతే చేయించి పెయింటింగ్ వేయించాలని ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, టీపీ శ్రీనివాస్, దేవస్థానం డి ఈ రవీందర్, ఇరిగేషన్ డి ఈ, ఏఈ వెంకటేశ్వర్లు, వీరభద్రం, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**-జిపి రెడ్డి ఘీ స్వీట్స్ షాపులో అపరిశుభ్రగా స్వీట్లు**

**ఖమ్మం, జూలై 04, ప్రభాత వార్త:** ఖమ్మం నగరంలోని పలు రెస్టారెంట్లు, వివిధ రకముల మసాలా దినుసులు (స్పైసెస్), పచ్చళ్ల తయారీ, స్వీట్స్ తయారీ కేంద్రాలపై శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు, ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి. శివలీల ల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, పి. స్వాతి, శ్రీషిక, సిహెచ్. లోకేష్, శరత్ లతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్ లో గల పి ఎస్ కే ఫుడ్స్ అండ్ స్పైసెస్, ఎన్టీఆర్ సర్కిల్ లో గల జీ.పి. రెడ్డి ఘీ స్వీట్ షాప్, ఐస్ క్రీమ్ యూనిట్, పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ నందు వంట గది అపరిశుభ్రంగా ఉండడం, రిఫ్రిజిరేటర్, కోల్డ్ ఛాంబర్ లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయిన్ టైన్ చేయకపోవడం, సుమారు 2 వేల రూపాయల విలువ కలిగిన 8 లీటర్ల కాలం చెల్లిన ఫ్రూట్ క్రెషెస్, సుమారు 19 వేల రూపాయల విలువ గల 40 కిలోల కాజు, షాజీరా, నూడిల్స్, ఇతర ముడి సరుకులపై లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం, అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించి, హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్.ఎస్.ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే వైరా రోడ్ లో గల పిఎస్కె ఫుడ్స్ అండ్ స్పైసెస్ లో



విస్తృత తనిఖీలు చేయగా, ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తయారీ కేంద్రంలో తగిన లైటింగ్, వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, ఆహార పదార్థాలు, ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్, మినపప్పు, రాక్ సాల్ట్ , బెల్లం, నూనె, నెయ్యి, మొదలగు పదార్థాలను గుర్తించి యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్ వీ జ్యోతిర్మయి బృందం వాటిని సీజ్ చేసినట్లు, అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ హెడ్ తెలిపారు. ఎఫ్.ఎస్.ఎస్. చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు. వైరా రోడ్ లో గల ఐబాకో ఐస్ క్రీమ్ యూనిట్లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీములు, చాక్లెట్లు నిల్వ ఉంచడం, తయారీ, ఎక్స్పైరీ డేట్ లను వినియోగదారులకు సరైన విధములో డిస్ ప్లే చేయకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో రిఫ్రిజిరేటర్లలో చాక్లెట్లు ఇతర పదార్థాలను నిల్వ ఉంచడం, సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించడం జరిగింది. టిడిపి ఆఫీస్ సమీపంలోని జిపి రెడ్డి ఘీ స్వీట్స్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో కేక్స్ తయారు చేయడం, కేక్స్, ఇతర స్వీట్స్ తయారీలో హానికర రసాయనాలు కలిగినటువంటి రంగులు కలపడం, ప్లాస్టిక్ బకెట్లలో క్రీమును నిల్వ ఉంచడం, ఈగలతో కూడినటువంటి కేకు ను నిల్వ ఉంచడం, 20 వేల రూపాయల విలువగల ఐదు కిలోల కాలం చెల్లిన చెర్రీస్, ఫ్రూట్ క్రెషెస్, గుర్తించి వాటిని ప్రజారోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన సుమారు 30 వేల రూపాయల విలువ గల 15 కిలోల కన్ఫెక్షనరీ పదార్థాలు, డ్రై ఫ్రూట్స్, మిస్సలేనియస్ పదార్థాలను సీజ్ చేయడం జరిగింది. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ, అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను, ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వంకాయలపాటి జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.






## నానో యూరియా, నానో డీఏపీ ఎరువులపై వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ

**ప్రభాత వార్త/ఖమ్మం**



రఘునాథపాలెం మండలం రైతు వేదికలో శుక్రవారం ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి సిబ్బందిక వ్యవసాయ విస్తీర్ణాధికారులు ,మండల వ్యవసాయ అధికారులు ,సహాయ వ్యవసాయ సంచాలకులకు జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య అధ్యక్షతన కోరమండ ఇంటర్నేషనల్ ఫర్టిలైజర్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దాన సరి పుల్లయ్య మాట్లాడుతూ ...జిల్లాలో రైతులు వివిధ పంటలు పై నానో యురియా మరియు నానో డిఏపి వాడకాన్ని ప్రోత్సహించేలా క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని, మరియు జిల్లా రైతుల కూడా నానో యూరియా నానో డీఏపీ గురించి తెలుసుకొని వాటిని వాడే దిశగా ఆలోచించాలని రైతాంగాన్ని కోరడం జరిగింది.

## జవాన్లకు వాకి టాకీలు అందజేసిన అసిస్టెంట్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 4 ప్రభాత వార్త**



నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో 60 డివిజన్లకు చెందిన శానిటరీ జవాన్లకు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ వాకీ టాకీలను అందించారు. ఈ వాకీ టాకీల ద్వారా ప్రతి జవాన్‌తో తక్షణ సంబంధాన్ని ఏర్పరచడం సులభతరం అవుతుంది. అలాగే, వారు ఏ ప్రాంతంలో, ఏ సమయానికి పని ప్రారంభించారు, ఎప్పుడు హాజరయ్యారు, ఎక్కడ పనిచేశారు, ఎప్పుడు డివిజన్‌ను విడిచారు అనే విషయాలను సులభంగా గుర్తించడానికి వీలవుతుంది. ఇది శానిటేషన్ పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడుతుంది. ఈ సందర్భంగా తిలీది మాట్లాడుతూ.. ‘వాకీ టాకీల వినియోగం ద్వారా వ్యవస్థీకృతంగా డేటాను పొందవచ్చు. ప్రతి జవాన్ ఎక్కడ ఉన్నాడు అనే విషయంపై స్పష్టత ఉండటంతో పాటు సమయపాలనపై పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుంది. అందుకే అందరూ ఈ వాకీ టాకీలను జాగ్రత్తగా మరియు బాధ్యతతో ఉపయోగించాలి అని సూచించారు.

## మొక్కలు నాటిన త్రివేణి విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం జూలై 4, ప్రభాత వార్త:**



గత వారం రోజులుగా త్రివేణి విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో , స్కూల్ ఆవరణలో మొక్కలు నాటుతూ ప్రకృతి పట్ల తమకు ఉన్న బాధ్యతను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రివేణి విద్యా సంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వన మహోత్సవాన్ని జీవిత ఉత్సవంగా భావిస్తారు. వన మహోత్సవాన్ని ప్రారంభించడం వెనుక ఉన్న నినాదం భూమి తల్లిని కాపాడటం. అందుకే దీనిని వన మహోత్సవం అని పిలుస్తారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని ఆయన విద్యార్థులకు సూచించారు. త్రివేణి సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ పండుగ మన భూమికి, పర్యావరణానికి నేరుగా సంబంధించినది కాబట్టి జరుపుకోవడం చాలా ముఖ్యం అన్నారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణం, ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైందని, అలాంటి పర్యావరణం పరిరక్షణకు మొక్కల పెంపకమే పరిష్కారం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్‌కు ఐదుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం జూలై 4, ప్రభాత వార్త:** ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ లిమిటెడ్ కు తమ కళాశాలకు చెందిన 5గురు విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్యాంపస్ ఫూల్ డ్రైవ్ లో తమ విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరచారని, జిల్లాలోని అత్యధికంగా 5గురు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. గురువారం ఎంపిక పత్రాలను అందుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్లో 9 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్. ఆర్. రౌండ్లో 5 గురు అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 6 నెలల పాటు శిక్షణలో భాగంగా 3.60 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 9 లక్షల పై చిలుకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా శరత్ కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం లీగల్,ప్రభాతవార్త :** ఖమ్మం ఒకటో అదనపు జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా జమ్ముల శరత్ కుమార్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కార్యాలయంలో తన నియామక పత్రాలు అందజేసిన అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్, న్యాయమూర్తి కె.ఉమాదేవి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు ఆయనను అభినందించారు.

## అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు

### - మీ సమస్యలు మేము పరిష్కరిస్తాం

### - సిఐ వెంకటేశ్వరావు

పినపాక ప్రభాతవార్త, జూలై 4:

ఆదివాసి గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామని ఈ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు తెలిపారు. మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామం చింతలపాడు లో ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. కమ్యూనిటీ కాంటాక్ట్, ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి అయన వారికీ వివరించారు. ముఖ్యంగా వలస ఆదివాసి సమూహాలు సంఘటితంగా ఉంటే అసాంఘిక శక్తుల్ని అడ్డుకోవచ్చు అని పిలుపునిచ్చారు. అసాంఘిక శక్తులకు దూరంగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళొచ్చిన ఆయన సూచించారు. వలస ఆదివాసీ గ్రామాల ప్రజలకు విద్య వైద్యం, ఉపాధి, రవాణా సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం,



పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ఆయా గ్రామాల్లో సమస్యలు పోలీస్ శాఖ దృష్టి కి తీసుకువచ్చినట్లైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వానాకాలం సీజన్ కావడంతో అసాంఘిక శక్తులు ఆశ్రయం కోసం గ్రామాల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### - మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల పిలుపు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 ః


ఈ నెల 9న జరిగే ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మణుగూరు ఏరియా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పీకేఓసీ-2 గేట్‌మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చే నాలుగు లేబర్‌కోడ్ విధానాల వలన ప్రతికార్మికుడు 12గంటలు పనిచేసే విధానం ఉంటుందని, సమ్మెచేసే హక్కు కూడా కార్మికులు కోల్పోతారని అన్నారు. అన్నింటినీ వ్యతిరేకిస్తూ ఈ నెల 9న తలపెట్టిన సమ్మెలో సింగరేణి కార్మికవర్గం భాగస్వాములై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో జాయింట్‌యాక్షన్‌కమిటీ నాయకులు మిర్యాల రంగయ్య, అబ్దుల్ రవూఫ్, వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, వి.రామనర్సయ్య, మేకల ఈశ్వర్‌రావు, గట్టయ్య, అశోక్, మల్లేష్‌యాదవ్, జీవరత్నం, వెంకటరత్నం, నాగెల్లి వెంకటేశ్వర్లు, ముఖేష్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, పవన్‌కుమార్, రేవన్, మంగీలాల్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### - సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ఈ నెల 9వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికవర్గం జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మణుగూరు ఏరియా ఓసీ-2 దుర్గ ఓబీ కంపెనీ కార్మికుల గేట్‌మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను రక్షించుకోవాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్‌కోడ్స్‌ను రద్దుచేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం జాతీయ కార్మిక సంఘాలతో పాటు, రాష్ట్ర కార్మిక సంఘాలు, వివిధ సంస్థలు, ఫెడరేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. జూలై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధికసంఖ్యలో పాల్గొని కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, సీకేహెచ్‌పీసీ నాయకులు వరదల సమ్మయ్య, ఓబీ కంపెనీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### - హక్కుల అణిచివేత చర్యలను ప్రతిఘటించాలి

కార్మిక, కర్షక హక్కుల అణిచివేత చర్యలను ప్రతిఘటించాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్తం సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమ్మె విజయవంతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, నెల్లూరు నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, పిట్టల నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## బుగ్గ, ఖమ్మంతోగులో సికిల్‌సెల్ అనీమియా పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 ః



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని బుగ్గ, ఖమ్మంతోగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 14మంది చిన్నారులకు శుక్రవారం సికిల్‌సెల్ అనీమియా పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, మలేరియా, డెంగీ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, కౌసల్య, ప్రియాభారతి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 ః



వర్షాకాలం నేపథ్యంలో వచ్చే అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, మున్సిపాలిటీ అధికారులు, వార్డు ఆఫీసర్లు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా దోమలు వృద్ధి చెందకుండా చూడాలన్నారు. మంచినీటి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, మంచినీటి ట్యాంకులను పదిరోజులకు ఒకసారి శుభ్రంచేయించాలని, త్రాగునీటి బావుల్లో క్లోరినేషన్ చేయించాలన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు సాయంత్రం ఫాగింగ్ చేయించాలన్నారు. మండల అధికారులు సెక్రెటరీలు అందుబాటులో ఉంటూ క్రిందిస్థాయి ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ ప్రతిరోజు పారిశుధ్యం పనులు పర్యవేక్షించాలన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కొనిజేటి రోషయ్య జయంతి


మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత కొనిజేటి రోషయ్య 92వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఏరియా జీఎం దుర్గం రామచందర్ రోషయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈ) రాంబాబు, ఏఎస్‌వో డి.వెంకటరామారావు, సర్వే ఆఫీసర్ దయాకర్, డీజీఎం(ఎస్ఎంఎస్‌ప్లాంట్) నర్సింహస్వామి, పర్సనల్ మేనేజర్ తిరుపతి, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఐటీ మేనేజర్ సురేష్, పర్సనల్ ఆఫీసర్లు వి.రామేశ్వరరావు, సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వోటూ జీఎంను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి.శ్రీనివాసచారిని శుక్రవారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్‌కుమార్, మస్తాన్, రమేష్, రమేష్‌బాబు, సందీప్, వంశీ, రవితేజ, రాజేంద్రప్రసాద్, హీరాలాల్, రామారావు, సీత తదితరులు పాల్గొన్నారు.

## తరలిన కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 04 ః

మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు శుక్రవారం హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన జైబాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి తరలివెళ్లి కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, కూచిపూడి బాబు, ముఖ్యనాయకులు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ చేతుల్లో మోడీ కీలుబొమ్మ

**ఇల్లందు, అర్బన్, జూలై 4 , ప్రభాతవార్త:**



కార్పొరేట్ చేతుల్లో మోడీ కీలుబొమ్మగా తయారయ్యారని అఖిలపక్ష జేఏసీ నాయకులు అన్నారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం పాత బస్టాండ్ సెంటర్ నుండి జెకె కాలనీ, అంబజార్, కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లకు కుదించి కార్మిక చట్టాలను కాల రాస్తుందన్నారు. కార్మిక చట్టాలలోని 1926 ట్రేడ్ యూనియన్ యాక్ట్ ను రద్దు చేయడానికి , 1946 స్టాండింగ్ ఆర్డర్ చట్టాన్ని రద్దు చేయాలని వీటి స్థానంలో ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తీసుకురావడం కోసం, నేషనల్ కోల్ మైన్స్ మ్యానిటేషన్ తీసుకురావడం మూలాన కోల్ ఇండియా వ్యాప్తంగా 168 బొగ్గు గనులు ప్రైవేటు పరం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం సింగరేణిలో పది బొగ్గు బ్లాకులను ప్రైవేటు వారికి అప్పజెప్పడం జరిగిందన్నారు. ఏదైతే 1957 యం యం డి ఆర్ ఐ యాక్ట్ ను పరిగణలోనికి తీసుకొని బొగ్గు బ్లాకులను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని అన్నారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు మద్దతు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎండి నజీర్ అహ్మద్, ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సారంగపాణి, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు యాకూబ్ షావలి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు రామ్ సింగ్, ఏఐటియుసి ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బంధం నాగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, సిపిఎం నాయకులు ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, ఐఎఫ్టియు నాయకులు ఎండి రాసుద్దీన్, తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్, టి యు సి ఐ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ సూపరిండెంట్‌ను నియమించాలి..

- డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు..
- షుగర్ మందులకు దిక్కులేదు..
- ఐద్వా సర్వేలో ప్రభుత్వ ఆసుపత్రిలోని దీనస్థితి..

**ఇల్లందు, జూలై 4, ప్రభాతవార్త:**





పేరుకే ఇది పెద్ద ఆసుపత్రి.. కానీ ఇక్కడ అన్ని సమస్యలే.. నిత్యం ఇక్కడికి వచ్చే రోగులతో పాటుగా ఆసుపత్రికి కూడా సుస్తి చేసింది.. ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఐద్వా గరం గరం అయింది.. ఆస్పత్రికి వచ్చే రోగులు పడుతున్న ఇబ్బందులను గమనించిన సిపిఎం పార్టీ అనుబంధ సంఘం ఐద్వా ఆధ్వర్యంలో మహిళా నాయకులు శుక్రవారం ఆసుపత్రిలో సర్వే చేశారు. ఇందులో అనేక విస్తు పోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇక్కడ పనిచేస్తున్న సూపరిండెండెంట్ అందుబాటులో ఉండడం లేదు. ఆవు చేన్లో మేస్తే దూడ గట్టుమీద వేస్తుందా అన్న చందంగా డ్యూటీ డాక్టర్ల పని కూడా అంతే ఉంది. ఇలా అనేక విషయాలు వారి సర్వేలో తేలడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘ ఇల్లందు మండల కార్యదర్శి ఆలేటి సంధ్య మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి రోజువారి 400 నుండి 500 వందల వరకు రోగులు వస్తున్నారన్నారు. అయితే ఇక్కడ పని చేస్తున్న 16 మంది డాక్టర్లలో ఎనిమిది మంది మాత్రమే అందుబాటులో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక విచిత్రం ఏమిటంటే అంబులెన్స్ తక్షణ అవసరం ఉందని అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ ప్రభుత్వ ఆసుపత్రిలో కంటే ప్రైవేట్ ఆస్పత్రిలోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని ఆరోపించారు. దీంతో రోజువారి వచ్చే రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తక్షణమే రెగ్యులర్ సూపరిండెంట్ ను నియమించాలని ఆమె డిమాండ్ చేశారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపి డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఉన్న ఒకే ఒక్క డాక్టర్ రోగులను చూస్తున్నారని తెలిపారు. వర్షాకాల సీజన్ వలన పరిసర ప్రాంతాలు, హాస్పటల్ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే షుగర్ వ్యాధిగ్రస్తులకు కనీసం ఇన్సులిన్ మందులు కూడా అందుబాటు లేవని ఆమె వీస్తు పోయారు. ఇవే కాక ఇతర వ్యాధులకు అవసరమైన మందులు ఆసుపత్రిలో లేకపోవడంతో రోగులు ప్రైవేట్ మెడికల్ షాపుల వైపు పరుగులు పెడుతున్నారు. ఆసుపత్రిలో వైద్యులందరూ అందుబాటులో ఉండే విధంగా చూడాలని, అవసరమైన మందులను సమకూర్చాలని, అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇదేకాక ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న ఇతర సమస్యలన్నిటిని పరిష్కరించాలని లేని పక్షంలో భవిష్యత్తులో దశల వారి పోరాటాల నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ సర్వేలో నాయకులు తాండ్ర కాంతమ్మ, పి లక్ష్మి, మన్నెం మమత, కడారి వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

**ఇల్లందు అర్బన్, జూలై 4,ప్రభాతవార్త :**



ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, తమిళనాడు, కర్నాటక మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య గుంటూరు జిల్లా, వేమూరులో జన్మించారు, తండ్రి కిలారి కోటేశ్వరరావు గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ కౌన్సిలర్, ఛైర్మన్‌గా పనిచేశారు. రోశయ్య గారు గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు. ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చింది తన తండ్రి రాజకీయాల్లో ఉన్నందున, రోశయ్య కూడా రాజకీయాల్లోకి ప్రవేశించారు. కొణిజేటి రోశయ్య గారు 1968లో మొదటిసారిగా మరియు 1974, 1980 లలో శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆయన 2009, సెప్టెంబరు 3 నుండి 2010, నవంబరు 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు అలాగే ఆర్థిక మంత్రిగా అనేక సంవత్సరాలు పనిచేశారు. 200910 బడ్జెటుతో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారు. కొణిజేటి రోశయ్య తెలుగు రాజకీయ నాయకులు మరియు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నరుగా కూడా పనిచేశారు అని అన్నారు. తరువాత రాజకీయాలకు వదిలేసి ఒక సామాన్య వ్యక్తి గా జీవించారు అని 88 సం,, లో ఉదయం పుట ఒక్కసారిగా బి.పి పడిపోవడం తో రోశయ్య ఆసుపత్రికి తీసుకువెళ్ళే మార్గమధ్యలో ఆయన తుదిశ్వాస విడిచారని జి.యం వి.కృష్ణయ్య గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జిఎం రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, డీజిఎం పర్సనల్ ఎ.తుకారాం, క్వాలిటీ మేనేజర్ రామదాసు, జే,కే,ఓ.సి. మేనేజర్ పులి పుర్ణచందర్, ఆధికారుల సంఘం నుంచి చిన్నయ్య, ప్రతినిధ్య సంఘం నుంచి యాదగిరి, ఇతర అధికారులు ఇతర ఆధికారులు యాన్. సతీష్ దేవేందర్ నాయక్, నాగేశ్వర రావు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు అని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బీఆర్ఎస్ నాయకులు అక్రమ అరెస్టులు పై మండిపడ్డ బీఆర్ఎస్

**ఇల్లందు అర్బన్, జులై 4, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు స్వచ్ఛందంగా, చట్టబద్ధంగా తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే, వాటిని అణిచివేయడానికి కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న వైఖరి తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని, భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ విద్యార్థి,యువజన విభాగం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు . రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టే నిరసన కార్యక్రమాలలో పాల్గొనకుండా భారత రాష్ట్ర సమితి విద్యార్థి, యువజన విభాగ నాయకులు పోలీసులు అడ్డుకోవడం అనైతికమని వి ఆర్ ఎస్ వి నాయకులు మండిపడ్డారు. శుక్రవారం విద్యా వ్యవస్థకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలకు పిలుపునియ్యగా విద్యార్థి సంఘ టిఆర్ఎస్ యువజన సంఘం నాయకులు గిన్నారపు రాజేష్, కాసాని హరిప్రసాద్, సత్తాల హరికృష్ణలను ఇల్లందు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం అనైతికమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వివిధ విద్యార్థి సంఘాలు నిరసన కార్యక్రమాలు చేపడితే, అసలు సంబంధం లేని మా టిఆర్ఎస్వి, బి ఆర్ ఎస్ వి నాయకులను, యువజన నాయకులను పోలీసులు అరెస్టు చేయడం చాలా దురదృష్టకరం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రల రాజకీయాలను బట్టబయలు చేస్తోంది. పోలీసు వ్యవస్థ ప్రజల భద్రత కోసం పనిచేయాల్సిన సమయంలో, చట్టాన్ని పక్కన పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి రాజకీయ ప్రయోజనాలకు ఆటంకం కలిగించేవారిని టార్గెట్ చేయడమే కాకుండా, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్న విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయడం ఎంతవరకు న్యాయసమ్మతమో ప్రజలు గమనించాలి. వాస్తవానికి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ గ్యారంటీలను అమలు చేయకపోవడమే కాకుండా, ఆ విషయాన్ని ప్రశ్నించే వారిపై కేసులు, అరెస్టులు చేస్తోంది. ఈ పరిస్థితి కొనసాగితే, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చే అవకాశం ఉంది. అప్పుడు ఇంకా ఎంతమంది విద్యార్థులను, బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తారో పోలీసులు చెప్పాలి. బిఆర్ఎస్/పార్టీ స్పష్టంగా హెచ్చరిస్తోంది.పోలీసు వ్యవస్థ న్యాయబద్ధంగా పనిచేయాలి, ప్రభుత్వానికి చేతులడిప్పే విధంగా కాకుండా, ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలి. విద్యార్థి ఉద్యమాన్ని అణచివేయాలనే కుట్రలకు తాము భయపడరని, అవసరమైతే రాష్ట్రాన్ని కదిలించే రీతిలో పోరాటం కొనసాగిస్తామని పిలుపునిచ్చారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన తప్పనిసరి

**ఇల్లందుటౌన్, జులై 4, ప్రభాతవార్త:**



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని రొంపేడు ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డా. కవిత అన్నారు. శుక్రవారం రొంపేడు ఆశ్రమ బాలికల హైస్కూల్ లో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాజు, పిహెచ్ఎస్ చంద్రకళ, సిబ్బంది రాధా, సరస్వతి, అనిల్, లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఎరువులు

**దమ్మపేట రూరల్, జూలై 4 ప్రభాతవార్త :**

మండలానికి ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని నాచారం, ఆసన్నగూడెం ,నాగుపల్లి, మొద్దుల గూడెం, గణేష్ పాడు ప్రాంతాలలో 12,500 ఎకరాల్లో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని దీనికి సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. సహకార సంఘం ,ప్రైవేటు దుకాణాల్లో తనిఖీ చేసామని సరిపడా ఎరువులు అందుబాటులో



ఉన్నాయని తెలిపారు. 250 మెట్రిక్ టన్నుల యూరియా, 360 మెట్రిక్ టన్నుల డిఏపి, ఎరువు 170 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని అధికారులతో రైతులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. రైతులు ఎరువులను కొనుగోలు చేసినప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## బస్టాండ్ కోసం ప్రజా ఆందోళన

### - ఐదో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

### - నేడు బందుకు పిలుపు

**దమ్మపేట రూరల్, జులై 4 ప్రభాతవార్త :**

దమ్మపేట ఆర్టీసీ బస్టాండ్ పరిరక్షణకు చేపట్టిన ప్రజా ఉద్యమం ఉధృతంగా మారుతుంది.1994 ఏప్రిల్ 5న దమ్మపేట మండల కేంద్రంలో బస్టాండ్ ను ఆనాటి శాసనసభ్యులు జలగం ప్రసాదరావు ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆనాడు గ్రామ పెద్దలు ప్రయాణికులు, చదువుకునే విద్యార్థిని, విద్యార్థుల అవసరాలు తీర్చాలన్న సదుద్దేశంతో గ్రామంలోని నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండుకు స్థలాన్ని కేటాయించారు. ఆ స్థలంలో నిర్మాణం జరిగి బస్సుల రాకపోకలు కొనసాగుతున్న దశలో అకస్మాత్తుగా కరోనా సంభవించింది. తదుపరి దమ్మపేట బస్టాండ్ కు నడిచే సర్వీసులను రద్దు చేయడంతో బస్టాండు చెత్తాచెదారంతో అనాథగా మారింది. బస్టాండ్ అభివృద్ధి కొరకు గ్రామస్తులు చేయని ప్రయత్నం లేదు గత టీఆర్ఎస్ ప్రభుత్వం నుండి నేటి ప్రభుత్వం వరకు గ్రామ ప్రజలు ఆర్టీసీ అధికారులకు, ఎమ్మెల్యేలకు అర్జీలు పెడుతూనే ఉన్నారు. ఎట్టకేలకు ప్రస్తుత ప్రభుత్వంలో బస్టాండ్ ను బాగు చేసి కొన్ని సర్వీసులను పునరుద్ధరించారు. కొన్ని రోజులు సజావుగా సాగిన ప్రయాణికుల ఆనందం ఎంతో కాలం నిలవలేదు.తర్వాత కాలంలో బస్సు రోడ్డుపైనే ప్రయాణికులను ఎక్కించుకోవడం ప్రారంభమైంది. దీనితో ప్రజలు బస్సుల కోసం బస్టాండ్ ను వదిలి రోడ్లపైనే వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామస్తులు మరోసారి ఎమ్మెల్యేకు ఆర్టీసీ వారికి మొరపెట్టుకున్న ఫలితం శూన్యం. అదే సమయంలో ఆర్టిసి వారు దమ్మ పేట బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణం చేపట్టారు.ఆ సందర్భంలో గ్రామస్తులందరూ బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణం అడ్డుకున్నారు. ఆర్టీసీ వారి ప్రయత్నాలు ఆదిలోనే కొంతకాలం ఆగిన తిరిగి మరోసారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనితో ప్రజలు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను కలిసి బంకు నిర్మాణాన్ని ఆపాలని బస్సు సర్వీసులను పెంచవలసిందిగా కోరారు. దీనితో ఎమ్మెల్యే ప్రజల అభీష్టం మేరకు నిర్మాణం జగాలి కానీ వారు వ్యతిరేకిస్తున్నప్పుడు బంకు నిర్మించొద్దని ఆర్టీసీ వారికి సూచించారు. కానీ ఈ మధ్య కాలంలో ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా బంకు నిర్మాణం చేపట్టడంతో ప్రజలు ఆవేశానికి లోనయ్యారు. గ్రామ అభివృద్ధితో పాటు తర్వాత తరం వారికి ఇబ్బందులు తప్పవన్న ఉద్దేశంతో ప్రజల ప్రయాణికుల శ్రేయస్సు కొరకు నిర్మించిన బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. దీనితో ఆర్టీసీ వారు చేసేదిలేక బంకు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. తిరిగి పెట్రోల్ బంకు పనులు ప్రారంభించడంతో గ్రామ పెద్దలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాన్ని ఆపాలని బస్టాండ్ ను అభివృద్ధి పరిచి అన్ని సర్వీసులు యధావిధిగా నడపాలని కోరారు. దమ్మపేట మండల కేంద్రంలో బస్టాండ్ లో బంకు నిర్మాణాన్ని ఆపాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి తంబళ్ల రవి, గ్రామ



నిర్మాణంలో ఉన్న బంకు

యువత ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. దీనితో అన్ని సంఘాల నాయకులు, అన్ని పార్టీల నాయకులు మద్దతు తెలియజేస్తున్నారు. ఐదు రోజులుగా సాగుతున్న రిలే నిరాహార దీక్షలకు గ్రామస్తులందరూ మద్దతు తెలపడంతో ప్రజా బిఉద్యమంగా మారింది. దీనిలో భాగంగానే నేడు దమ్మ పేట బందుకు పిలుపునిచ్చారు. శుక్రవారం దమ్మపేట బస్టాండ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో బంకు నిర్మాణానికి వ్యతిరేకంగా నల్ల మాస్కులు ధరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు.

### - అత్యం వెంకటేశ్వరరావు(దమ్మపేట గ్రామ వాసి)



40 ఏళ్ల నాడు గ్రామ అభివృద్ధికి,ప్రయాణికుల అవసరాలకు ఉపయోగించాలన్న సదుద్దేశంతో ఆనాడు గ్రామ పెద్దలు ఆర్టీసీ బస్టాండ్ కు స్థలాన్ని కేటాయించి అప్పటి సత్తుపల్లి శాసనసభ్యులు జలగం ప్రసాద్ రావు ఆధ్వర్యంలో బస్టాండ్ నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. నేడు ఆర్టీసీ వారు బస్టాండ్ లో ప్రజల అభీష్టనికి వ్యతిరేకంగా బంకు నిర్మాణం చేపట్టి బస్టాండ్ ను అన్యాక్రాంతం చేయడానికి చూస్తున్నారని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించమన్నారు. గ్రామ పెద్దలు అందరూ కలిసి విషయాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. బస్టాండ్ అభివృద్ధి కొరకు అన్ని రకాలుగా పోరాడి బస్టాండ్ ను కాపాడుకుంటామన్నారు.

### - తుడుం దెబ్బ నాయకులు తంబళ్ల రవి



ఆర్టీసీ బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని సహించబోమని అడ్డుకొని తీరుతామని ప్రజల అభీష్టం మేరకే ఆర్టీసీ నిర్ణయం తీసుకోవాలని దీనికి అన్ని పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. రిలే నిరాహార దీక్షలు చేపట్టి ఐదు రోజులు పూర్తవుతుందని బంకు నిర్మాణం ఆపకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

## టీఎల్‌యూడీ పద్ధతిలో నాణ్యమైన బయోచార్ తయారీ: కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 4 – ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బయోచార్ యూనిట్ ద్వారా సుజాతనగర్ మండలంలోని మేకలగడ్డ గ్రామంలో బయోచార్ తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఈ ప్రయత్నంలో 30 కిలోల వేస్ట్ కట్టేముక్కలను చిన్న చిన్న ముక్కలుగా చేసి మండించడం ద్వారా 10 కిలోల నాణ్యమైన బయోచార్ తయారు చేయగలిగారు.కలెక్టర్ మాట్లాడుతూ... ఇలా తయారైన బయోచార్ ను ఆవుపంచకం (ఆవుపేడ మొదలైనవి)తో కలిపి కొన్ని రోజులు నిల్వ ఉంచి ఆరబెట్టి, పొడిగా చేసి పంటలకు ఎరువుగా ఉపయోగించాలని సూచించారు. డివిజన్లోని రైతువేదికల ద్వారా బయోచార్ తయారీ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.గ్రామాల్లో విరివిగా లభించే సర్కారు తుమ్మ చెట్టు కొమ్మలు, రహదారులు. కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను ఉపయోగించి తక్కువ ఆక్సిజన్‌లో యూఎల్‌యూడీ పద్ధతిలో బయోచార్ తయారు చేయాలని సూచించారు. అలాగే, స్వయం సహాయక సంఘాలు బయోచార్ తయారు చేసి, విక్రయించడం ద్వారా లాభం పొందాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బయోచార్ తయారీ సమయంలో ఉత్పన్నమయ్యే వేడిని ఎలా ఉపయోగించుకోవచ్చో, బయోచారు తయారీ విధానాన్ని మరింత తక్కువ ఖర్చుతో, సులభతరంగా





రైతులు ఉపయోగించుకునేలా రూపొందించడానికి వివిధ పద్ధతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ, ఎంపీడీవో, సుజాతనగర్ తహసీల్దార్, ఈసి రాజు, ఏడీఏ (టెక్నికల్), వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు పాల్గొన్నారు.




## మాజీ సిఎం కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి



**దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో గల వాసవి భవన్ నందు ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కొనేజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అంచెలంచెలుగా ఎదిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక గవర్నర్ పదవులు నిర్వహించిన వ్యక్తి కొణిజేటి రోశయ్య అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామభద్రం, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు మండవల్లి సురేష్, సభ్యులు అత్తులూరి సతీష్, దొడ్డా వినోద్ కుమార్, ధార నాగేశ్వరరావు, పరిటాల రాము, పసుమర్తి సాయిరాం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల ధర్నా




**దమ్మపేట, జ్యూలె 7 ప్రభాతవార్త:**

దమ్మపేట గ్రామ పంచాయతీలో విధుల నుండి తొలగించిన పారుశుద్ధ్య కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామపంచాయతీ అటెండర్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ వారం రోజుల క్రితం పంచాయితీ ఆఫీసులో విధులు నిర్వహించడానికి వచ్చిన కవులూరి విజయలక్ష్మి, యశోద వెంకటమ్మలపై అన్నపురెడ్డి పల్లి గ్రామానికి చెందిన కవులూరి పద్మ బంధువులు అకారణంగా దాడి చేసి గాయపరిచారని అన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో విధుల్లో ఉన్న దాడి కి గురైన కార్మికులను ఓదార్చాల్సింది పోయి గ్రామపంచాయతీ కార్యదర్శి విధులకు రావద్దని బయటికి పంపడం దుర్మార్గమని అన్నారు. తొలగించిన పాశుద్ధ్య కార్మికులను వెంటనే వీధిల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మురహరి రఘు, విజయలక్ష్మి, వెంకటమ్మ యశోద, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులు ప్రారంభం..



కొణిజర్ల జూలై 04 ప్రభాతవార్త:

విద్యార్థులకు మెరుగైన ఆధునిక టెక్నాలజీని అందించాలనే లక్ష్యంతో విజయ ఇంజనీరింగ్ కాలేజీ నూతనంగా ఏఐ, జన్ ఏఐ మాస్టరీ కోర్సులను శ్రీకవిత పారుపల్లి ఎర్ర, మైస్పార్క్ అకాడమీ, స్పీడ్ లాబ్స్ సహకారంతో కళాశాల వైస్ చైర్ పర్సన్ పి విజయ లక్ష్మి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ఏఐ కోర్సుల ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజనీరింగ్, మెషిన్ లెర్నింగ్ వంటి అంశాలపై ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించబడుతుందని, ఉద్యోగ భవిష్యత్తును పటిష్టంగా తీర్చిదిద్దుటకు ఈ కోర్సును రూపొందించారని,ఇటువంటి టెక్నాలజీ కోర్సులను సాధారణంగా నేర్పించబడేవి కాదని, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పురోగమించే వేదిక అని తెలిపారు.



**కోర్సు ముఖ్యాంశాలు :**

ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, ప్రస్తుత పరిశ్రమలకు అవసరమైన టూల్స్ అండ్ ఫ్రేమ్ వర్క్స్,జనరేటివ్ ఏఐపై వర్క్ షాప్స్,సర్టిఫికేషన్ అండ్ కెరీర్ గైడెన్స్, తదితర కోర్సులు అందుబాటులో ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో ఆధునిక టెక్ విద్యలో విజయ ఇంజినీరింగ్ కాలేజ్ ముందంజలో నిలవాడాన్ని ఈ కోర్సు సూచిస్తుందని తెలిపారు. శుక్రవారం నాడు మొదటి సూపర్ 30 బ్యాచ్ ను ప్రారంభించడం జరిగిందని ఇట్టి క్లాసులో ప్లేస్మెంట్ మద్దతు కోసం హ్యాండ్స్ ఆన్ సెషన్,బృంద చర్చతో పాటు రెసుమె బిల్డింగ్ పై అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరణం, కళాశాల డీన్ డాక్టర్ డి శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ఫరీద్ బాబా, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అధ్యాపకేతరులు పాల్గొనడం జరిగింది.

# బదిలీ అయిన డీసీసీబీ అధికారులకు వీడ్కోలు

**- ఖాతాదారుల అభిమానం సంతృప్తినిస్తుంది**

కారేపల్లి జులై 4 ప్రభాతవార్త :

డీసీసీబీ కారేపల్లి లో పని చేసి బదిలీ అయిన అధికారులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. డీసీసీబీ కారేపల్లి బ్రాంచీలో అసిస్టెంట్ మేనేజర్ గోపతి పద్మావతి, క్యాషియర్ ఆలేటి గాయత్రి లు ఖమ్మంలోని బ్రాంచీలను బదిలీ అయ్యారు. ఈసందర్భంగా కారేపల్లి బ్రాంచీలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మేనేజర్ బాల రవికుమార్ మాట్లాడుతూ డీసీసీబీలో రైతులకు సేవ చేయటం ఎంతో అనందాన్ని ఇస్తుందన్నారు. వృత్తిలో ఖాతాదారుల అభిమానాన్ని చూరగొనటం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా డీసీసీబీలో వివిధ రకాలు రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. సక్రమంగా రుణాలు



రెన్యూవల్ ద్వారా అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలోసూపర్వైజర్ కొంగర వేణు, ఉద్యోగులు అరుణ, సురేష్, వెంకట్రావు, పుచ్చకాయల వంశీ, ఆదెర్ల అంజమ్మ, సొసైటీ సిబ్బంది ఉండం సాంభశివరావు, ముండ్ల సురేష్, దమ్మాలపాటి నాగేశ్వరరావు, యాకూబ్పాష తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ సమరభేరి సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**- అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం ప్రతిష్టాత్మకంగా ని ర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి సభకు కామేపల్లి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీగా తరలి వె ళ్లారు.ప్రత్యేక బస్సులలో, వివిధ వాహనాలలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వానికి అనుకూలంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ తరలి వె ళ్లారు.జాతీయ కాంగ్రెస్ అధ్య క్షులు మల్లికార్జున ఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,ఇల్లం దు ఎమ్మెల్యే కోరం



కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పిలుపు మేరకు సభకు తరలి వెళ్లారు. పెద్ద సంఖ్యలో సభకు తరలివచ్చిన పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే కోరం కనకయ్య అభినందించారు. సభకు తరలి వెళ్లిన వారిలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెం ట్ దమ్మాలపాటి సత్యనారా యణ,వైస్ ప్రెసిడెంట్ రెడబోతు గోపిరెడ్డి,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,మాజీ ఎంపీపీలు మాలోత్ సరిరామ్ నాయక్,జర్పుల లక్ష్మణ్ నాయ క్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమం తరావు,మండల నాయకులు మాలో త్ బావ్ సింగ్,మాలోత్ ప్రేమ్ కుమార్, బోడ రాజేష్,గుగులో త్ గోపి,దొడ్ల వేణు,చల్ల మల్ల య్య, జక్కంపూడి వెంకటేశ్వ ర్లు,పాటిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య, ఏ.రాందాస్ నాయక్ , హట్కర్ శంకర్, జర్పుల రాజేష్, దేవేండ్ల రామకృష్ణ, నల్లమోతు వెంకట నరస య్య మధ్యాహ్న రమేష్ తదితరు లు ఉన్నారు.

# చిన్నమునగాలలో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు...

కొణిజర్ల జూలై 04 ప్రభాతవార్త:

తెలంగాణ తొలిదశ ఉద్యమానికి నాంది పలికిన పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమురయ్య అని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం (జిఎమ్పిఎస్) వైరా డివిజన్ అధ్యక్షులు కంపసాటి శివ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో,చిన్నమునగాల గ్రామంలో అమరజీవి దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రారెడ్డి, జానకమ్మ దొరసాని ఆగడాలతో రైతులపై చేస్తున్న దోపిడీనీ దొడ్డి కొమరయ్య ఎదిరించి వడిసెలు, బల్లేలు చేతబట్టి భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో భాగంగా దొరలు,గూండాల కాల్పుల్లో వీర మరణం పొందిన మహా యోధుడు నేటి తరానికి ఆదర్శం అని తెలిపి, అంత గొప్ప



మహనీయుడైన దొడ్డి కొమరయ్య చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని,ఆయన వర్ధంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక యాదవ సంఘం నాయకులు గమిడి నరేష్,కంపసాటి కృష్ణయ్య,కంపసటి గోవిందు,కంపసాటి సత్యనారాయణ, గమిడి బాలకృష్ణ,పగడాల వెంకయ్య, పగడాల బాలకృష్ణ, పగడాల పరశురాం,తదితరులు పాల్గొన్నారు




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# వైరాలో కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా కుట్టుమిషన్లు పంపిణీ

వైరా, జూలై 04, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్కుమార్ ఆధ్వర్యంలో రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ రోశయ్య బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా ఏ ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టలేదని, అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్కు సంబంధించి ఒక్క రూపాయి లెక్క తప్పకుండా ఏ రంగానికి ఎంత చొప్పున బడ్జెట్ కేటాయించాం అనే విషయాలపై సంక్షిప్తంగా చెప్పగలిగిన ఏకైక గొప్ప ఆర్థికవేత్త రోశయ్య అని కొనియాడారు. అనంతరం కొత్తూరి వెంకటరమణ కుమారుడు కొత్తూరు మనోజ్ జ్ఞాపకార్థం నిరుపేద కుటుంబాలకి చెందిన మహిళలకు ముగ్గురికి కుట్టుమిషన్లు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, నూకల శ్రీనివాసరావు, నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, నూకల ప్రసాదరావు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ళ గంగాధర్, వెంకటసుబ్బారావు, కొత్తూరు వెంకటరమణ, నంబూరి వెంకటేశ్వర్లు, అనుమోలు భాస్కర్రావు తదితరులు పాల్గొన్నారు.

# జాస్తిపల్లిలో వైభవంగా పీర్ల ఊరేగింపు


**- సాంప్రదాయబద్ధంగా పూజలు**

**- మొక్కులు చెల్లించుకున్న మల్లెంపాటి శ్రీనివాసరావు**

కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మొహరం వే డుకలను పురస్కరించుకొని గ్రామ పెద్దలు మల్లెంపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్ర వారం గ్రామ పురవీధుల్లో పీర్లను ఊరేగించా రు.పీర్లను సాంప్రదాయబద్ధంగా అలంకరించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లెంపాటి శ్రీనివాసరావు,గ్రామంలోని యూత్ సభ్యులు,ప్రతినిధులు,ఉత్స వ కమిటీ సభ్యులు,గ్రామస్తులు, ముస్లిం సోదరులు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.మేళ్ల తాళాలతో డప్పు వాయిద్యాలతో పీర్లను ఊరేగించారు. ఆనందోత్సాహంతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు.దీంతో గ్రామంలో కోలాహలం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. మొహరం పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



## హైదరాబాదులో కాంగ్రెస్ సమ్మేళనంకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

**- ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో బస్సులు, కారులలో, తరలిన కాంగ్రెస్ నాయకులు**

*సత్తుపల్లి జూలై 4 (ప్రభాతవార్త) :*



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఎల్ బి స్టేడియంలో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల, అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే వస్తున్న సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం నుండి ఆర్టీసీ బస్సులు, కారులలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల, పట్టణ, పార్టీ అధ్యక్షులు శివ వేణు, గాది చెన్నారావు, కాంగ్రెస్ ప్రముఖులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమలపాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్, తదితరులు బస్సుల్లో కారులను సత్తుపల్లి నుంచి శుక్రవారం ఉదయం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ జండా ఊపి ప్రారంభించగా హైదరాబాద్



తరలి వెళ్లారు. వీరంతా ఎం సూర్, సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, మండలాలనుంచి వెళ్లినవారు తల్లాడ నుంచి అన్ని మండలాల వాహనాలు కలిసి హైదరాబాద్ సమ్మేళనం బహిరంగ సభకు తరలి వెళ్లడం జరిగింది. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులైన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఆకర్షితులై హైదరాబాద్లో జరిగే బహిరంగ సభకు ఉత్సాహవంతంగా కార్యకర్తలు నాయకులు భారీగా తరలివచ్చారని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి వెళుతున్న కార్యకర్తలకు నాయకులకు ఖమ్మంలో రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగేందర్ భోజనం ఏర్పాట్లు చేయగా అందరూ మార్గమధ్యంలో భోజనం చేసి బహిరంగ సభకు తరలి వెళ్లారు.






## పేరువంచ హైస్కూల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు వితరణ

*కల్లూరు, జూలై 04, (ప్రభాతవార్త):*



కల్లూరు మండల పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్లేట్లు, గ్లాసులు ఆ పాఠశాల పూర్వ విద్యార్థిని, మెదక్ ఎక్సైజ్ సిఐ మేచర్ల రాధా శుక్రవారం పంపిణీ చేశారు. మేచర్ల రాధ సోదరి మేచర్ల సుజాత జ్ఞాపకార్థం గ్లాసులు, ప్లేట్లు పంపిణీ చేసినట్లు రాధా తెలిపారు. ఈ సందర్భంగా హైస్కూల్ విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుదర్శన్‌రావు, ఉపాధ్యాయులు ఎండి. మౌలాలి, జ్యోతి, సర్వేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర మోహన్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ ఉపాధ్యాయులు మేచర్ల రాధాను, తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, మరియమ్మలను ఘనంగా సన్మానించారు.

## మండలంలో యూరియా కొరత గళమెత్తిన బాజపా

*పెనుబల్లి, జూన్ 4, (ప్రభాతవార్త) :*

మండలం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న యూరియా కొరత అంశం మీద ప్రత్యేక సమావేశం నిర్వహించి గళమెత్తారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి పడిగెల.మధుసూదన్ రావు మాట్లాడుతూ పెనుబల్లి మండలం లో యూరియా 60 శాతం సొసైటీకి 40 శాతం ప్రైవేట్ డీలర్లకు ఇవ్వాలని కానీ పెనుబల్లి మండలం లో ఒకే డీలర్కు 50 టన్నుల యూరియా ఇవ్వటం జరిగింది అని ఆ డీలరు కేవలం అతని ఖాతాదారుల వరకే ఇస్తూ మిగత వారికి నా దగ్గర దొరకట్లేదు అనే సమాధానం ఇస్తున్నారు అని అధికారులుచోద్యం చూస్తున్నారని అన్నారు.దళారులు యూరియా బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తున్నా అధికార యంత్రాంగం, వ్యవసాయ శాఖ



అధికారులు నోరు మెదపడం లేదని అన్నారు.రైతులకు అవసరమైన వయూరియా బస్తాలను వెంటనే సొసైటీల ద్వారా పంపిణీ చేయాలని భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు,మండల కార్యదర్శి కోటా.సుధాకర్,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చక్కిలాల.మంగేశ్వరరావు పెనుబల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ కాటిని శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్యకు నివాళులర్పించిన పసుమర్తి

*కల్లూరు, జూలై 04, (ప్రభాతవార్త):*



హైదరాబాద్‌లోని లకిడీకాపూల్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహానికి రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్‌రావు, ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి, పెంద్యాల విజయభాస్కర్, రాష్ట్ర మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ రేణికుంట్ల గణేష్ గుప్తా, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన పెనుబల్లి తహసీల్దార్

**- దివ్యాంగులు వృద్ధుల చెంతకు తహసీల్దార్**

**- సిబ్బందిని పని చేయించడంలో సఫలమైన తహసీల్దార్**

*పెనుబల్లి, జూన్ 4, (ప్రభాతవార్త):*



ఇటీవల బదిలీపై పెనుబల్లి తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన నారాయణమూర్తి ప్రజలకు సేవలు అందించడంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. మండలం నలుమూలల నుండి నిత్యం వందలాది మంది ప్రజానీకం అనేక సమస్యలపై తహసీల్దార్ కార్యాలయానికి వస్తుంటారు.కార్యాలయానికి వచ్చిన ప్రజలను కలిసిన అనంతరమే మిగతా పనులు అంటూ ప్రజా సమస్యల కోసం ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ ప్రజలచే మన్ననలను అందుకుంటున్నారు. తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి కార్యాలయము నందు అనేక చేర్పులు మార్పులు చేపడుతూ వస్తున్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలను గౌరవించే విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, కార్యాలయంలోకి రాలేని దివ్యాంగులు,వృద్ధులు వద్దకు తానే వెళ్తూ సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.విద్యార్ధిని విద్యార్థుల సర్టిఫికెట్ల విషయంలోనూ ప్రతిరోజు ఎటువంటి పెండింగ్ లేకుండా ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తున్నారు. అదేవిధంగా తనకున్న అనుభవంతో కార్యాలయ సిబ్బందిని పని చేయించడంలోనూ సఫలీకృతమయ్యారని చెప్పవచ్చును. గతానికి భిన్నంగా సిబ్బంది సైతం పని చేయడంతో అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. భూభారతి ద్వారా చేసే రిజిస్ట్రేషన్ విషయంలో సర్వర్ కొంచెం నిదానంగా పనిచేయడంతో రిజిస్ట్రేషన్లకు వచ్చిన రైతాంగం మాత్రం కొంచెం ఇబ్బందికి గురవుతున్నారు తప్ప అంతా సవ్యంగానే జరుగుతున్నట్లు రైతాంగం తెలుపుతున్నారు.ఆఫీస్ పనివేళల అనంతరం కూడా పనిచేస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా మండల వ్యాప్తంగా 4వేల పైచిలుకు దరఖాస్తులు అందడంతో అందిన ప్రతి దరఖాస్తును కార్యాలయ సిబ్బంది,మీ సేవ కేంద్రాల వారి సహకారంతో త్వరలోనే ఆన్లైన్ పూర్తవ్వనున్నట్లు చెబుతున్నారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు వచ్చిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఫైళ్ళను సైతం పెండింగ్ లేకుండా పరిష్కరించినట్లు తెలిపారు. ఏదేమైనా ఇటీవల రెండు మూడు నెలలకు ఒక తహసీల్దార్ మారుతుండటంతో మండల ప్రజల అనేక భూ సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. అటువంటి సమస్యలను కూడా భూభారతి ద్వారా పరిష్కరిస్తాం అని చెపుతున్నారు.నిత్యం కార్యాలయంలో సమయానికి అందుబాటులో ఉంటూ తమ సమస్యలను వింటూ సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తున్న ఇటీవల బాధ్యతలు తీసుకున్న ప్రస్తుత తహసీల్దారును కొనసాగిస్తే బాగుంటుందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## సత్తుపల్లి లోవంగవీటి మోహన్ రంగ వర్ధంతి వేడుకలు

*సత్తుపల్లి జూలై 4 (ప్రభాతవార్త) :*



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి స్వర్గీయ వంగవీటి మోహన రంగా78 వ జయంతి సందర్భంగా సత్తుపల్లి లో రంగా ప్రాణంగాం లో అభిమానులుమున్నూరు కాపు సంఘంఆధ్వర్యంలో శుక్రవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్వర్గీయ మోహన్ రంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోపి ఎల్ ప్రసాద్,మాధురి మధు, మానుకోటసుంకర వాసు, పెద్దిరెడ్డి పురుషోత్తం, రామిశెట్టి కృష్ణ, తోకల సురేష్, మోహన్ రావు సింగవరపు నరేష్, కపిల్వాయి నాగు మురహరి వెంకటేష్,మొక్క రాజేష్, రంగిశెట్టి చంటి,మణికంఠ, దాసరి సత్యనారాయణ, జెమిని సతీష్,దాసరి రమణ, దాసరి అయోధ్య, ఆళ్ల నరేష్, ఉప్పు రామకృష్ణ, హోటల్ దుర్గా, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మహోన్నత త్యాగశీలి కొణిజేటి రోశయ్య

**- జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 4 (ప్రభాతవార్త) :





నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహోన్నత త్యాగశీలి కొణిజేటి రోశయ్య అని జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడించారు. నైతిక విలువలు కలిగి అంకిత భావంతో పని చేసిన ప్రజల మనిషి రోశయ్య అని ఆయన కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జన్మదినోత్సవం ను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి లోని పొట్టి శ్రీరాములు సెంటర్ నందు నేలకొండపల్లి పట్టణ వర్తక సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం, వాసవి క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో రోశయ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమరజీవి కొణిజేటి రోశయ్య చిత్రపటంకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బర్త్ డే కేక్ ను ఆయన కట్ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొణిజేటి రోశయ్య పని చేశారని ఆయన చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే దక్కిందని ఆయన కొనియాడారు. అనంతరం, స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు 60 మంది రోగులకు పండ్లు, బ్రెడ్లు ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో విశిష్ట అతిథిగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ కళ్యాణ మండపం అధ్యక్షులు మాటూరి సుబ్రమణ్యం, మాజీ వర్తక సంఘం అధ్యక్షులు యర్ర నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు గెల్లా జగన్ మోహన్ రావు, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ తెల్లాకుల అశోక్, తెల్లాకుల జయశ్రీ, కొత్త కరుణ, బోనగిరి యుగంధర్, దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్స్ బోనగిరి రామశేషయ్య, కొత్త క్రాంతి కిరణ్, కొత్త నవ్య, కొ త్తశారదాదేవి, ఆర్యవైశ్య ప్రముఖులు గెల్లా వెంకటరమణ గుప్తా, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, దేవరశెట్టి లక్ష్మణరావు, దోసపాటి అచ్యుతరామయ్యతో పాటు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




## గాయపడిన తోటి జర్నలిస్ట్‌ను పరామర్శించిన జర్నలిస్ట్ బృందం.!

తిరుమలాయపాలెం, జూలై 04(ప్రభాతవార్త) :



బీరోలు గ్రామానికి చెందిన తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ సభ్యుడు దామల్ల.భాస్కర్ ఇటీవల కాలంలో ద్విచ క్రవాహనంపై వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాతు గాయపడి చికిత్స నిమిత్తం తన సొంత స్వగృహం బీరోలు గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్నాడని తెలుసుకున్న తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ సభ్యులు, అధ్యక్షులు పసలాది.సత్యనారాయణ ఆధ్వర్యంలో భాస్కర్ నివాసానికి వెళ్లి పరామర్శించి 25 కేజీల బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పప్పుల.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పోలేపొంగు.నాగరాజు,కూరపాటి. విజయ్ ప్రచార కార్యదర్శి గుజ్జ.రామకృష్ణ సభ్యులు గాదరి.వెంకన్న పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పీఎం ధర్తీ ఆభాజన్

కూసుమంచి, జూలై 3 (ప్రభాతవార్త) :



గోరీలపాడుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఒంటిగుడిసె నందు ప్రధానమంత్రి ధర్తీ ఆభాజన్ భగీరథీ అభియాన్ పథకంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు, ఎఫ్ఆర్ఏ టీటీలు, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్డ్, కిసాన్ క్రెడిట్ కార్డులు, బ్యాంకు రుణాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, జనన తేదీ ధృవీకరణ పత్రాలు, ఎస్ హెచ్ జీ మహిళా రుణాలు, ఆరోగ్య శ్రీ కార్డ్, ఇంటర్నెట్ సౌకర్యం, ఆరోగ్య శిబిరాలు, రైతు భరోసా మొదలైన వాటి కోసం ఎస్టీ లబ్ధిదారుల వ్యక్తిగత హక్కులపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. సదరు వ్యక్తుల నుండి దరఖాస్తులు కూడా తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యూవో తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, పీడీఎంవో స్వప్న, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉమ, ఎఫ్ఏ ధర్మ, ఏఎన్ఎం సుజాతబాయి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉన్నం బ్రహ్మయ్య

నేంకొండపల్లి, జూలై 4 (ప్రభాతవార్త) :



నేలకొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్ గోళ్ళమూడి దుర్గ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే నేలకొండపల్లి మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మృతురాలి భౌతిక కాయంను సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రవేట్ రోడ్డు కాంట్రాక్టర్, ప్రభుత్వ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు...

**- అధికార పార్టీ అండదండలతోనే అని ఆరోపణలు...**

**- మొద్దు నిద్రలో రెవెన్యూ, మైనింగ్ అధికారులు...**

తిరుమలాయపాలెం, జూలై 04 (ప్రభాతవార్త):



రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా.. అన్నట్లుగా నాయకులు తలుచుకుంటే ప్రభుత్వ భూముల్లో నుంచి ఇష్టానుసారంగా మట్టిని తరలించొచ్చు.! అధికారులు కూడా మావైపేగా.. మమ్ముల్ని అడిగేది ఎవరు.? అన్నట్లుగా సాగుతోంది మట్టి దోపిడీ వ్యవహారం.!తిరుమలాయపాలెం మండలం బచ్చోడు తండా, జూపెడ, గ్రామాల మధ్యలో రోడ్డు పక్కన గల పేదలకు ఇచిన అసైన్డ్ భూమి సర్వే నంబర్ 183 లో నుంచి సుమారు వారం రోజులుగా యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా కొందరు అక్రమార్కులు అధికార పార్టీ నాయకుల అండదండలతో తవ్వకాలు చేపడుతూ.. అక్రమ రవాణాకు తెర తీశారు. ప్రభుత్వ భూములు అమ్మొద్దు, కొనకూడదని, ఆ భూముల్లో మట్టిని తవ్వాలన్నా కొన్ని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి ఓ ప్రైవేట్ రోడ్డు కాంట్రాక్టర్ వారం రోజులుగా టిప్పర్లతో మట్టి, మొరం తరలిస్తూ యథేచ్ఛగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.అధిక లోడ్ టిప్పర్లతో మొరం తరలించడం వల్ల వేసిన రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మట్టి తరలింపు, రోడ్ల ధ్వంసం విషయాలపై మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల సహకారంతోనే సదరు వ్యక్తి యథేచ్ఛగా మట్టి తరలిస్తున్నాడని ఆరోపించారు.ఈ అక్రమ మట్టి రవాణాపై ఎవరూ దృష్టి సారించకపోవడంతో వారికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని అన్నారు.

**- మొద్దు నిద్రలో రెవెన్యూ, మైనింగ్ అధికారులు...**

జూపెడ రెవెన్యూ పరిధిలో జరుగుతున్న మట్టి తవ్వకాలపై తిరుమలాయపాలెం తాసిల్దార్ లూథర్ విల్సన్ ను వివరణ కోరగా, మా నుండి ఎవరికీ ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న వారిపై ఆర్. ఐ లక్ష్మణ్ కు సమాచారం అందించమని తెలిపారు. ఆర్.ఐ కు సమాచారం ఇవ్వగా అతను నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ, మాట్లాడుతున్న మధ్యలోనే చరవాణి సంభాషణ నిలిపివేశారు. మరల ప్రయత్నించగా స్పందించలేదు.! అధికారుల నిర్లక్ష్యం వలనే మట్టి మాఫియా ఇలా జేసీబీ సహాయంలో మట్టిని తవ్వుతూ టిప్పర్లు ద్వారా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతులు లేకుండానే అక్రమ తవ్వకాలతో రూ.లక్షల ఖనిజ సంపద తరలిపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం.

## భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త :



హైదరాబాదు నగరం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగనున్న సామాజిక న్యాయ సమరభేరీ బహిరంగ సభకు శుక్రవారం నేలకొండపల్లి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో వాహనాల్లో తరలి వెళ్లారు. తొలుత కాంగ్రెస్ శ్రేణుల వాహనాలకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు శాఖమూరి రమేష్ ,నెల్లూరి భద్రయ్య కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు,గుండా బ్రహ్మం, మేళ్లచెరువు నాగేశ్వరరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, రామకృష్ణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కూసుమంచి, జులై 4 (ప్రభాతవార్త) :

పెరికసింగారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పాలేరు ఏఈ బీ తావుర్యా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని పెరికసింగారం, గట్టుసింగారం, జక్కేపల్లి, రాజుపేట, గోరీలపాడుతండ, చాంప్లాతండా, భగవాన్ తండా, తుమ్మలతండా గ్రామాలలో ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. వినయోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

# వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయిలో సన్నద్ధం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విపత్తుల నష్టాల తగ్గింపునకు మనమంతా కృషి చేయాలి**

**వరద ఉధృతిని సమర్థవంతంగా అంచనా వేయాలి**

**భారీ వర్షాలు కురిసే సమయంలో రైతులు పొలాల వైపు వెళ్లకుండా చూడాలి**

**నీటి వనరుల్లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలి**

**ఎన్.డి.ఎం.ఏ. అధికారులతో కలిసి జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**






**ఖమ్మం, జూలై 04, ప్రభాతవార్త :**
వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయి లో సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్, అడ్మినిస్ట్రేషన్ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, డి.ఎం. కన్సల్టెంట్ డాక్టర్ వజీం ఇక్బాల్, తెలంగాణ రాష్ట్ర డిస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కన్సల్టెంట్ గౌతం కృష్ణ తేజ, బి. అనుపమ, టి.జె. సండ్ర, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదలు, విపత్తుల నిర్వహణ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లు, ప్రణాళిక తదితర అంశాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విపత్తుల సమయంలో రెవెన్యూ, నీటి పారుదల, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలు వారి పరిధిలో చేపట్టిన పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ. గత ఏడాది 24 గంటల వ్యవధిలో ఖమ్మం నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చాయని, మున్నేరు నదీ పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, తిరుమలాయపాలెం మండలంలో రాకాసితండా, అజ్మీరా తండలో 150 మందిని ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సంరక్షి ంచాల్సి వచ్చిందని అన్నారు. గత ఏడాది వరదలలో ఆరుగురు చని పోయారని కలెక్టర్ తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఇంటికి 10 వేల రూపాయల చొప్పున సహాయం అందించిందని, భారీ ఎత్తున పశు సంపద కూడా నష్టం జరిగిందని అన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు మరింత పకడ్బందీగా సన్నద్ధం అయ్యామని, నీటి వనరుల, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా తెలుసుకుంటూ, విపత్కర పరిస్థితుల్లో ముంపు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షి త ప్రాంతాలకు వేగవంతంగా తరలించేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లను సన్నద్ధం చేశామని అన్నారు. విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్ ఆస్కారం లేకుండా ముందుగానే ప్రజలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. వరదల ఉధృతి ఆధారంగా ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ, ఏ స్థాయిలో నీరు వస్తే ఏ ప్రాంతాల ప్రజలను తరలించాలో ఎస్.ఓ.పి. తయారు చేసుకున్నామని తెలిపారు. ప్రజల నివాస సమీపంలోనే సురక్షి త ప్రాంతాలను రెస్క్యూ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నామని, రిలీఫ్ సెంటర్ లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలకు విపత్తు నిర్వహణ పట్ల అవగాహన కల్పించామని అన్నారు. వరద విపత్తు సమయంలో సహాయం కోసం ప్రజలు నేరుగా సంప్రదించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 300 పైగా ఆపద మిత్రలకు, స్థానిక కార్పోరేటర్ లు, ప్రజా ప్రతినిధులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించామని అన్నారు. వరద రాకముందే యుద్ధ ప్రాతిపదికన లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపుకు చర్యలు చేపట్టామని, వరద ప్రభావిత ప్రాంతాలలో ఆపద మిత్రలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో నీటి వనరుల్లో 75 శాతం మాత్రమే నిండి ఉండేలా చూస్తున్నామని, ఎక్కడా చెరువు కట్టలు కొట్టుకొని పోకుండా చూస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంతో పాటు వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో వరద పరిస్థితులు, నీటి వనరుల నీటి నిల్వలు, మున్నేరు నది ప్రవాహం నిరంతరం మానిటరింగ్ చేయడం చాలా ముఖ్యమని అన్నారు. వరదల సమయంలో ప్రజలు సెల్ఫీ కోసం బయటకు రాకుండా అవగాహన కల్పిస్తున్నామని, విపత్తుల సంఘంలో సాధారణంగా కనిపించే పరిస్థితులు అన్ని నిమిషాల కాలంలో భయంకరంగా తయారు అవుతాయని అన్నారు. వరదల తర్వాత సాధారణ పరిస్థితులను వేగవంతంగా పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. ఆకేరు, మున్నేరు నదులలో వాటర్ గేజ్ లను ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ మాట్లాడుతూ. నీటి వనరులు, చెరువులు, చెక్ డ్యాంల వద్ద అవసరమైన చోట పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. పిడుగులు పడినప్పుడు రైతులు చెట్ల కింద ఉండి మరణించకుండా వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. వరదల సమయంలో పాఠ్య పుస్తకాలు కోల్పోయిన పిల్లలకు తప్పనిసరిగా మళ్ళీ నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు అందించాలని అన్నారు. వరద బాధితులకు విద్యా సర్టిఫికెట్లతో పాటు రేషన్ కార్డ్, గ్యాస్ కార్డు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు కూడా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపత్తుల నష్టాల తగ్గింపునకు మనమంతా కృషి చేయాలని అన్నారు. నాలాలు, నదీ ప్రవాహాల మార్గంలో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయా, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయ అని చెక్ చేసుకోవాలని అన్నారు. విపత్తుల వల్ల ఆర్థికంగా ఎంత నష్టం అవుతుందో అంచనా వేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే సమాచారం అందేలా చూడాలని అన్నారు. జూన్ 16న కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారని అన్నారు. జిల్లాలో అన్ని రకాల ప్రమాదాలకు ఒకే వేదిక నుంచి సమాచారం అందించేలా చూడాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. నగరంలో మురికి కాల్వల, నాలాలను పూర్తి స్థాయిలో పూడీక తీత తీశామని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డాం ఎత్తు తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. వరదల సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా పటిష్ట చర్యలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకున్నామని అన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటి కప్పుడు అధ్యయనం చేస్తూ రైతులను సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న 66 విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో పునరుద్దరించామని అన్నారు. చెరువు దగ్గర ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తరలించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు మళ్ళీ పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి కోల్పోయిన సర్టిఫికెట్లను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజాస్టర్ సర్వైవర్ గైడ్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఆపద మిత్రలు, తదితరులు

## ఆదివాసీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది

**- గంగమ్మకాలనీ గొత్తికోయ గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కనెక్టు ప్రోగ్రాం**

**- పాల్గొన్న ఎస్పీ రోహిత్‌రాజు**






**లక్ష్మీదేవిపల్లి, జూలై 4 – ప్రభాతవార్త:**
లక్ష్మీదేవిపల్లి మండలంలోని గంగమ్మ కాలనీ గుత్తికోయ గ్రామంలో లక్ష్మీదేవిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత, పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు. అనంతరం ఎస్పీ గారి చేతుల మీదుగా అక్కడ నివసించే 27 కుటుంబాల వారికి దుప్పట్లు, దోమ తెరలను పంపిణీ చేశారు. విద్యుత్, మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం మద్దె గుంపుకు చేరుకొని అక్కడ నివసిస్తున్న ఆదీవాసీ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమణా రెడ్డి, ఎస్సై కార్తీక్, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూలై, 04, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టరేట్ ఆవరణ లోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా ఈ.వి.ఎం. గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో కే. శ్రీనివాసరావు, ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంద దుమ్ముగూడెం మండల కమిటీ సమావేశం గంగారం గ్రామంలోని నోపా అర్జున్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన కార్మికుల వ్యతిరేక చట్టాలను రైతుల వ్యతిరేక చట్టాలను దొడ్డిదారిన తీసుకొచ్చి అమలు చేస్తామంటున్న పాలకుల మెడలు వంచటానికే ఈ సార్వత్రిక సమ్మె అని అన్నారు. ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచాలని చూస్తున్న పాలకుల మెడలు వంచాలని పేర్కొన్నారు. లక్షలాది కార్మికుల, రైతుల శ్రమను ఆదానీ అంబానీలకు నరేంద్ర మోడీ, అమీత్ షాలు దోచిపెడుతున్నారన్నారు. నరేంద్ర మోడీ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరం బాబురావు, కురసం చిన్నయ్య, కుంజా లక్ష్మి, భరత్, కొరస రామ్ శెట్టి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో ముమ్మరంగా సికిల్‌సెల్ అనిమియా వైద్యపరీక్షలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్నశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నల్లబెల్లి గ్రామంలోని పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు సికిల్‌సెల్ అనిమియా వైద్యపరీక్షలను శుక్రవారం నిర్వహించారు. ఈ పరీక్షలను డా. రేణుకారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. మొత్తం 124మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు చేయడం జరిగిందని, అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకంలో ఇచ్చే మెనూ గురించి పాఠశాల హెచ్‌ఎంను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఏ నాగేశ్వరరావు, ఏఎన్‌ఎం సారిక, పాఠశాల సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## ఏరియాలో ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు

**రుద్రంపూర్, జూలై 4 - ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్నాటక మాజీ గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య గారి జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేంరాజు హాజరైనారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ... కొణిజేటి రోశయ్య గుంటూరు జిల్లా, తెనాలి మండలం, వేమూరులో జన్మించారు, తండ్రి కిలారి కోటేశ్వరరావు గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ కౌన్సిలర్, ఛైర్మన్‌గా పనిచేశారు. రోశయ్య గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు. ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చింది తన తండ్రి రాజకీయాల్లో ఉన్నందున, రోశయ్య కూడా రాజకీయాల్లోకి ప్రవేశించారు. కొణిజేటి రోశయ్య తెలుగు రాజకీయ నాయకులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నరుగా కూడా పనిచేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జిఎం జివి. కోటి రెడ్డి, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ టి. శేషగిరి రావు, ఐఎన్టియూసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కే. గౌస్, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం(ఐ ఈ) ఎన్. యోహాన్, ఇతర విభాగాల అధిపతులు, జిఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీలు కే.సౌజన్య, సిహెచ్. సాగర్, ఇతర ఆధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



## ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సంజీవరెడ్డికి సన్మానం

**రుద్రంపూర్, జూలై 4 - ప్రభాతవార్త:**



ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నిర్వహి ంచిన గ్రామస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్బీ స్టేడియంలో పాల్గొని అనం తరం ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ముఖ్య నేతల బృందం. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల పలు అంశాలపై చర్చించారు...ముఖ్యంగా జూలై 9 జాతీయ సమ్మె విషయం కార్మికుల సొంత ఇంటి కల పై ప్రభుత్వంతో చర్చించడం, కార్మికుల పెర్క్‌స మీద ఐటీ మాఫీ, డిస్మిస్ కార్మికుల సమస్యలు, మారుపేర్ల మార్పు, కొత్త బొగ్గు గనుల ప్రారంభం, వంటి అంశాలు పై చర్చించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ దాస్ , జనరల్ సెక్రటరీ అక్రమ్, రిజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, వైస్ ప్రెసిడెంట్లు భూమయ్య, రజాక్, పీతాంబరం, సీనియర్ నాయకులు శంకర్రావు, పానుగంటి వెంకట స్వామి , చంద్ర శేఖర్, బాబు, జగన్నాథ చారి తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల సేకరణలో రామవరం, కూలీలైన్ స్కూళ్లకు మొదటి బహుమతి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 4 - ప్రభాతవార్త:**



విద్యార్థుల్లో పర్యావరణం పచ్చదనం, చెట్ల ప్రాముఖ్యత పట్ల అవగాహన పెంచే క్రమంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వినూత్నంగా విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు కొత్తగూడెం మండలంలో రామవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం, కూలీలైన్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలీలైన్ ప్రథమ స్థానంలో నిలిచాయి. ఆపై మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం ప్రథమ స్థానంలో, కూలీలైన పాఠశాల ద్వితీయ స్థానంలో ఉన్నాయి. కాంప్లెక్స్ స్థాయి విజేతలకు రూ.1000, మండల స్థాయి విజేతలకు రూ.5000 ప్రోత్సాహకంగా కలెక్టర్ ప్రకటించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించే వారికి 50 వేలు ప్రోత్సహంగా కలెక్టర్ ఇవ్వనున్నారు. చెట్ల పెంపకంవాటి ప్రాముఖ్యత గూర్చి ఈ వినూత్న కార్యక్రమాన్ని విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా జిల్లా కలెక్టర్ విన్నూత్నగా శ్రీకారం చుట్టారు. 80 రకాలు సుమారుగా 70 ర్థ్ణీ లా విత్తనాలను విద్యార్థులు సేకరించారు. కొత్తగూడెం మండల స్థాయి ఎంపికలో నిర్ణేతలుగా ఆనందఖని ఉన్నత పాఠశాల సీనియర్ సిబ్బంది, కూలీ లైన్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం లాలు, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్, సిఆర్పిలు మరియు ఎమ్ఆర్పిలు పాల్గొన్నారు.

## క్రాస్ రోడ్ లో పబ్లిక్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

### బిజెపి మండల అధ్యక్షులు ధూళిపూడి



**పినపాక ప్రభాత వార్త, జూలై 4**

మణుగూరు ఎటూరునాగారం ప్రధాన రహదారిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ ప్రధాన కూడలిలో నిత్యం వేలమంది ప్రజలు తమ అవసరాల కోసం ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో వారికీ అత్యవసర సమయంలో ప్రజా మరుగుదొడ్ల లేకపోవడంతో ఎంతో ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి అధికారులు ప్రజల కోసం, ప్రయాణికుల కోసం ఎక్స్ రోడ్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు దూలిపూడి శివప్రసాద్ డిమాండ్ చేశారు. గతంలో మరుగుదొడ్ల సమస్యను సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ రద్దీగా ఉండి, ప్రతిరోజు ప్రజలు వస్తూ వెళ్తూ ఉంటారు. ఈ సందర్భంలో ప్రజలు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రతిరోజు మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు మండల కార్యాలయలకు ఇక్కడే ఉన్న పోలీస్ స్టేషన్ కు, బ్యాంకులకు ఆసుపత్రులకు ఇతర అవసరాలకు వచ్చే ప్రజల వలన రోజురోజుకు జనసాంద్రత పెరుగుతున్న నేపథ్యంలో పబ్లిక్ టాయిలెట్స్ చాలా అవసరం అని సంబంధిత అధికారులు మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి- ఐద్వా

**పెనుబల్లి, జూన్ 04, ప్రభాతవా ర్త:**



పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం త క్షణమే పరిష్క రించాలని ఆస్పత్రి నూతన భవనంలోకి వెంటనే మార్చాలని, ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు శీలం పకీరమ్మ, మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగుల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల వైద్యాధికారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రారంభం కావడంతో ఆస్పత్రిలో రోగులతాకిడి పెరుగుతున్న దృష్ట్యా రోగుల అవసరాలకు తగినట్లుగా ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా అన్ని గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆర్టీసీ బస్టాండ్ కు దూరంగా ఉండటం వల్ల రిక్వెస్ట్ స్టాప్ పెట్టి బస్సు లు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జాజిరి జ్యోతి, రత్నకుమారి, తన్నీరు కృష్ణవేణి, ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు మద్రి రజిని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### టి.యు.సి.ఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్య పిలుపు

**నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త :**

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కోరుతూ ఈ నెల 9వ తేదీన వివిధ కార్మిక సంఘాలు జరుప తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టి.యు. సి.ఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు టి.యు.సి.ఐ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి.యు.సి.ఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానాల్లో నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకు వచ్చిందని ఆయన చెప్పారు. బిజెపి మోడీ ప్రభుత్వం పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ చట్టం చేసిందన్నారు. రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముంపు వచ్చిందని ఆయన విమర్శించారు. ఈ లేబర్ కోడ్ లు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల, కార్మికుల సంఘటన శక్తిని బలహీన పరుస్తుందని ఆయన చెప్పారు. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదని ఆయన అన్నారు. ప్రజల ఆస్తులను కార్పోరేటర్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతున్నదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ విధానాన్ని తిప్పుకొట్టడం కోసం జులై 9న దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెదపాక వెంకన్న, పసుపులేటి సైదులు, హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు హిరాలాల్, సుజాత, వీరకుమారి, ఆనంద్, వెంకటలక్ష్మి, రంగమ్మ, సాయి రఘు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ సాధించుకున్నాం

### - మేకల మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్

**కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం,భూస్వామ్య జమీందారు ,పెత్తందారు వర్గాల నుండి నా టి నైజాం రజాకారుల అరాచక పాలన నుండి బడుగు బలహీ న వర్గాల వారికి వెట్టి చాకిరి ని ర్మూలన విముక్తి కోసం తెలం గాణ సాయుధ రైతాంగ పోరా టంలో తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య అని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు,డిసిసిబి డైరెక్టర్, మాజీ జడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అన్నారు.కా మేపల్లి మండలం పండితాపు రం గ్రామంలో, ఖమ్మం జిల్లా అ ఖిల భారత యాదవ మహా సభ కార్యాలయం లో శుక్రవా రం జరిగిన దొడ్డి కొమరయ్య 80వ,వర్ధంతి కార్యక్రమంలో అ ఖిల భారత యాదవ మహాస భ నాయకులు పాల్గొని చిత్రప టానికి పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించారు.ఈ సం దర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాటి తెలం గాణ ను ఎందరో మహానుభా వులు తమ మానప్రాణాలని త్యాగం చేయడం వల్లనే మన కు వచ్చిందని,దానిలో ప్రధానం గా కురుమ యాదవుల ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య చూపిన పోరాట స్ఫూర్తి వలన తొలి మలిదశ ఉద్యమాలు జరిగాయని తెలిపారు.నాటి నైజాం రజాకర్ల తొత్తు విసునూ రు దేశముఖ్ రామచంద్రారెడ్డి దౌర్జన్యాలకు అరాచకాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుతప్ప సంఘానికి నాయక త్వం వహించిన దొడ్డి కొమర య్య గూండాల తుపాకీ తూటా లకు ఎదురు వెళ్లి తెలంగాణ తొలి కేకగా అమరవీరుడుగా తెలంగాణ చరిత్రలో శాశ్వతం గా దొడ్డి కొమరయ్య నిలిచిపో యారని అన్నారు.చిత్తారు సిం హాద్రి యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య త్యాగానికి గుర్తుగా,వారికి గౌరవంగా తె లంగాణ ప్రభుత్వం ప్రతి తెలం గాణ తల్లి విగ్రహం దగ్గర దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ప్రతిష్టిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్య దర్శి కనకబండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నా గేశ్వరరావు, బండారు ప్రభాకర్ వాకదాని కోటేశ్వరరావు,చింత ల పెద్ద వెంకయ్య,భుక్యా నాగేం ద్రబాబు,పాటిబండ్ల ప్రసాద్,శీ లం పుల్లయ్య,అల్లిక బక్క య్య,అరవ గంగయ్య,మేకల మల్లి కార్జునరావు,బి ఎన్ దేవరాజు, మేడిదల మల్లేష్ కొడకాల ప్రవీ ణ్ యాదవ్, వీరెల్లి శ్రీనివాస్, ఉమా లక్ష్మీ లక్ష్మణ్, మేకల సా యి,భూక్య హరిదాస్,తదిత రులు పాల్గొన్నారు.

---

## హైదరాబాద్ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

### - సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి

**కారేపల్లి జులై 4 ప్రభాతవార్త :**



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి చంద్రప్రకాష్ ఇమ్మడి తిరుపతిరావు లు అన్నారు. ఏఐసీసీ అధినేత హైదరాబాదు లో నిర్వహించే బహిరంగ సభకు సింగరేణి మండలానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన అనేక హామీలను అమలు చేస్తుందన్నారు. ఆర్థికపరంగా ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను దసలవారీగా అమలు చేస్తున్నట్టు తెలిపారు ఇందిరమ్మ ఇల్లు. ఉచిత బస్సు రైతు భరోసా రేషన్ కార్డు ల పంపిణీ భూ భారత్ చట్టం అంటే ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని నేతలు కార్యకర్తలు పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డ గోడ ఐలయ్య సురేందర్ మనియార్ వీర ప్రతాప్ టోనీ ధారావత్ వినోద్ మల్లెల నాగేశ్వరరావు దేగల ఉపేందర్ పోల గాని శ్రీనివాస్ కడియాల సుధాకర్ పా టి నరసయ్య వీరభద్రం వీరభద్రం ధారావత భీముడు యాకూబ్ పాషా గాంధీ అనీఫ్ షఫీ తొగర శ్రీను రమేషు తాజుద్దీన్ కిలారి అప్పారావు గమ్మిడిపాటి నరసింహారావు ఆదర్ల రాములు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## గోడ పత్రికను ఆవిష్కరించిన యూనియన్ నేతలు

### - ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం టియుసిఐ అధ్యక్ష కార్యదర్శులు

**కారేపల్లి జులై 4 ప్రభాతవార్త :**



ప్రభుత్వ రంగ సంస్థలలో కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు చేస్తున్నయత్నాన్ని తిప్పి కొట్టాలని టి యు సి ఐ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావు ధారావత్ సక్రు అన్నారు. సింగరేణి మండలం సీతారాంపురం గ్రామంలో జూలై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెకు సంబంధించి గోడ పత్రికను శుక్రవారం యూనియన్ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలవస్తున్న పరిస్థితి నేడు కొనసాగుతుఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు చేయాలని ఒక దురాలోచన కేంద్ర ప్రభుత్వం . చేస్తున్నదని విమర్శించారు. 44 రకాలకార్మిక చట్టాలనును రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స తీసుకువచ్చి కార్మికులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా చేస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కార్మిక రైతంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా జులై 9న దేశ సార్వత్రిక సమ్మె జరుగుతుందని సమ్మెను కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నేడు కార్మికులు బానిసత్వాలకు నెట్టు వేయబడుతున్న పరిస్థితి ఉన్నది వాటికి వ్యతిరేకంగా ఇప్పటికైనా కార్మికులు చైతన్యవంతమై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు జోగి నాగేశ్వరరావు బచ్చల దశరథ రజిత రామ్ కుమార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

---

## జర్నలిస్ట్‌ను పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**కారేపల్లి జులై 4 ప్రభాతవార్త :**



సింగరేణి మండలం గేట్ కారేపల్లి కి చెందిన ప్రజాజ్యోతి జర్నలిస్ట్ తేళ్ల శ్రీనివాసరావు ను,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ శుక్రవారం పరామర్శించారు.మూడు రోజులక్రితం వారి తండ్రి తేళ్ల వెంకటేశ్వర్లు మరణించడంతో,కుటుంబ సభ్యులను టీడబ్ల్యూజేఎఫ్ నేతలు పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పరామర్శించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు సయ్యద్ ఖదీర్,దువ్వా సాగర్,ఎగినాటి మాధవరావు,షేక్ జానీపాష, రవికిరణ్, స్థానిక పాత్రికేయులు అజ్మీర వీరన్న, భూక్యా రామ్ కిషోర్ , భయ్యా నాగేశ్వరరావు, ఆదెర్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

---

## కార్మికుల హక్కుల సాధన రవాణా రంగ పరిరక్షణకై ఐక్యంగా పోరాడుదాం: సిఐటియు పిలుపు

**కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డు లో ఆటో వర్కర్స్ ఈనెల 9వ తేదీ జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ,వ్యవసా య కార్మిక సంఘం మండల కార్యదర్శి బదావత్ శీను మా ట్లాడుతూ దేశంలో ఆటో రిక్షా డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డీజిల్ ధర లు పెరిగి ఉచిత బస్సు లు ఉండటం వల్ల ఆటోలకు ప్రజ లు ఎక్కక నానా వస్తువులు పడుతున్నారని,పెరిగిన నిత్య వసర ధరలకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ దేశంలో ఆటో నడుపుతున్న కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉండి ఆటో ఫైనాన్స్ కట్టుకోలేక కిరాయిలు దొరకక తన భార్య ల మెడలో ఉన్న పుస్తెల తాడు ను తాకట్టు పెట్టుకొని తన కు టుంబాలను నడిపిస్తున్నారని అన్నారు.అటువంటి సందర్భం లో బిజెపి ప్రభుత్వం తీసుకు న్న కఠిన నిర్ణయాలకు వ్యతిరే కంగా దేశంలో తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ జరుగు దేశ వ్యాప్త సమ్మెలో ఆటో వర్కర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో ఆటో యూనియన్ వ ర్కర్స్ మండల అధ్యక్ష కార్యద ర్శులు కృష్ణ,బాబు,రవి, లా ల్సా బు,రాములు తదితరులు పాల్గొన్నారు.

---

## జాస్తిపల్లిలో ఆరోగ్య శిబిరం విజయవంతం



### - వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు, సిబ్బంది

### - ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండండి

### - మన ఆరోగ్యం మన చేతుల్లోనే

**కామేపల్లి, జూలై 4 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో ఆయు ష్మాన్ ఆరోగ్య మందిర్ లో జిల్లా టీబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు డాక్టర్ శిరీష ఆధ్వర్యం లో ప్రధానమంత్రి టీబి ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు.ఈ ప్రోగ్రాం లో భాగంగా 60 సంవ త్సరాలు పైబడిన వారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు,టీబీ వ్యాధిగ్రస్తులకు వారి సంబం ధిత కుటుంబ సభ్యులకు,మ ద్యపానం సేవించే వ్యక్తులకు, ధూమపానం సేవించే వ్యక్తుల కు,ఆయాసం ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధిగ్రస్తులకు 125 మందికి తెమ్మడ స్క్రీ నింగ్ పరీక్షలు చేసి 15 మందిని ఎక్రే కొరకు డిస్టిక్ ఆస్పటల్ , ఖమ్మం కు తీసుకువెళ్లి పరీక్షలు చేయించడం జరిగింది.ఈ కా ర్యక్రమం లో పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు,టీబి నోడల్ ఆఫీసర్ రాధాకృష్ణ, హెల్త్ సూపర్వైజర్స్ నరేందర్,సీని యర్ టిబి ట్రీట్మెంట్ సూపర్వైజ ర్ విజయకుమారి,రామకృష్ణ, హెచ్ఐవి ప్రోగ్రాం ఆర్గనైజర్ శం కర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సంబంధిత ఏఎన్ఎం లు రమాదేవి,హేమలత,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా చేపట్టాలి

### - నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడి

**నేలకొండపల్లి, జూలై 4 ప్రభాతవార్త :**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా చేపట్టాలని నేలకొండపల్లి ఎంఈఓ బి. చలపతిరావు వెల్లడించారు. శుక్రవారం గౌతమ్ బుద్ధ చక్రవర్తి సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బోదులబండ ప్రభుత్వ హైస్కూల్లో నందు ఖిప్లాస్టిక్ నిషేధం, రసాయన విగ్రహాల వద్దు, మట్టి విగ్రహాల ముద్దుఖి అనే అంశం పై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథి ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్థా లను విద్యార్థినీ, విద్యార్థులకు ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌతమ బుద్ధ చక్రవర్తి సొసైటీ అధ్యక్షుడు కట్టెకోల వెంకటేశ్వర్లు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకట రామారావు, ఉపాధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి, మీసా నాగేశ్వరావు, బుద్ధారం పాస్టర్ ఇలియాజర్, కట్టెకొల చిన్నికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల కుమారి, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.